# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా ధ్యేయం

సంపుటి : 01 సంచిక : 350, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -23 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఢిల్లీలో బిజీబిజీగా చంద్రబాబు...

# కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ



- పోలవరం నిధులు, బనకచర్ల అనుమతులపై చర్చ
- ఏపీ ప్రాజెక్టులకు కేంద్ర సాయం కోరిన చంద్రబాబు
- జలశక్తి మంత్రికి పోలవరం, బనకచర్లపై సీఎం వినతి

ఢిల్లీ: విదేశీ పర్యటనను ముగించుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో కాసేపటి క్రితం సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్ర సహకారం అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, అప్పలనాయుడు, హరీష్ బాలయోగి, సానా సతీష్ తదితరులు ఉన్నారు. సమావేశంలో ప్రధానంగా

మిగతా..2లో

# "రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు

- రాష్ట్రంలో కూటమి పాలనలో వ్యవస్థలన్నీ దిగజారుస్తున్నారు
- దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారు
- సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులును అరెస్ట్ చేయడం కూటమి కక్ష రాజకీయాలకు పరాకాష్ట
- లిక్కర్ అమ్మకాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా? అమ్మకాలు పెంచితే లంచాలు ఇస్తారా?



గుంటూరు: రాష్ట్రంలో కూటమి పాలనలో వ్యవస్థలన్నీ దిగజారుస్తున్నారని.. దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పీఏసీ సమావేశంలో కూటమి ప్రభుత్వ కక్ష రాజకీయాలపై వైఎస్ జగన్ మండిపడ్డారు. ముంబై నటి జత్వానీని వేధించారంటూ సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనే యుల్ని కూటమి ప్రభుత్వం అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామంపై వైఎస్ జగన్ వైఎస్సార్‌సీపీ పీఏసీ మీటింగ్‌లో స్పందిం చారు. "రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. ప్రజా సమస్యలు, అన్యాయాలు, అక్రమాలు, అవినీతి ప్రజల్లోకి వెళ్లకుండా డైవర్షన్ చేస్తున్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులును అరెస్ట్ చేయడం కూటమి కక్ష రాజకీయాలకు పరాకాష్ట. ఇదే కేసులో మరో ఇద్దరు పోలీస్ అధికారుల పట? ప్రభుత్వ తీరును కోర్టు తప్పుబట్టింది. మొదటి సారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా:

మిగతా..2లో



## పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వమే పూర్తి చేస్తుంది..

- ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకమైన రేషన్ విధానాన్ని అమలు చేస్తున్నాం
- గత వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో రేషన్ మాఫియా విచ్చలవిడిగా కొనసాగింది

## 'మా ప్రభుత్వం వచ్చాక

# మిమ్మల్ని వదిలిపెట్టం'..

## పోలీసులకు కేటీఆర్ వార్నింగ్

- తెలంగాణ పోలీసులు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారు
- వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో తెలంగాణ ప్రభుత్వ తీరుపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం
- ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక విడుదలతో లగచర్ల బాధితులు హైదరాబాద్ నందినగర్‌లో కేటీఆర్‌తో భేటీ





## అలా రుణాలు ఇచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దు సజ్జనార్ హెచ్చరిక

- ఆకర్షణీయ ప్రకటనలతో రుణ యాప్‌ల నిర్వాహకులు ప్రజలను మోసం చేస్తున్నారని వెల్లడి
- రిజిస్ట్రేషన్ సమయంలో వ్యక్తిగత డేటాను సేకరిస్తున్నారన్న సజ్జనార్
- రుణం చెల్లించలేని వారి వ్యక్తిగత సమాచారంతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని వెల్లడి
- యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక కొందరు ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన



## మయన్మార్‌లో సైబర్ క్రైమ్ వెట్టిచాకిరి..

## బండి సంజయ్ చొరవతో స్వదేశానికి తెలంగాణ, ఏపీ యువకులు

- బ్యాంకాక్‌లో ఉద్యోగాల పేరిట మయన్మార్‌కు తరలింపు
- నలుగురు తెలుగు యువకులను సైబర్ నేరాలు చేయాలంటూ నిర్బంధం




## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు వీళ్లే..

సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా

శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు

ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు

1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



## పార్లమెంటే సుప్రీం.. ఉప రాష్ట్రపతి నోట మళ్లీ అదే తరహా వ్యాఖ్యలు

- పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు
- రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్'

## మీ లేఖను చారిత్రక

# నగరంలో చదివాను

## రాహుల్ గాంధీ లేఖపై రేవంత్ రెడ్డి స్పందన

- 'రోహిత్ వేముల' చట్టం తీసుకురావాలని రాహుల్ గాంధీ లేఖ
- 'ఎక్స్' వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి
- రాహుల్ గాంధీ స్ఫూర్తిదాయకమైన పిలుపు తనను బలంగా తాకిందన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణలో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు, విద్యాసంస్థల్లో వివక్షను రూపుమాపేందుకు ప్రత్యేకంగా 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాసిన లేఖపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు సోమవారం పార్టీ అగ్రనేత రాసిన లేఖను ముఖ్యమంత్రి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. రాష్ట్రంలో యువతకు భద్రత కల్పించే దిశగా చట్టం అవసరమని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. రోహిత్ వేముల, పాయల్ తాడ్వీ, దర్శన్ సోలంకి వంటి ఎందరో ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువకులు అర్థాంతరంగా తనువు చాలించడం దురదృష్టకరమని రాహుల్ గాంధీ తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మొదలు రోహిత్ వేముల వరకు ఎంతో మంది ఎదుర్కొంటున్న వివక్షకు చరమగీతం పాడేలా, భవిష్యత్తులో మరెవరికీ ఇలాంటి

మిగతా..2లో



## వాటే వెల్‌కమ్.. సౌదీలో ప్రధాని మోదీకి అదిరిపోయే స్వాగతం..

- రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు
- రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోదీ సౌదీ వెళ్లారు
- ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన

## భారత్ కు ఎఫ్-35 యుద్ధ విమానాలు

# అందించేందుకు సిద్ధం



- అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత పర్యటన
- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు వాణిజ్యం, రక్షణపై దృష్టి
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చల విధివిధానాలు ఖరారు
- జైపూర్‌లో వాన్స్ ప్రసంగం

ఢిల్లీ: భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై చర్చల విధివిధానాలు ఖరారయ్యాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రకటించారు. తన భారత పర్యటనలో భాగంగా జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ

మిగతా..2లో



## అరెస్టులు పారదర్శకంగానే జరుగుతున్నాయన్న అనిత

- వైసీపీ హయాంలో హింస పరాకాష్ఠకు చేరిందని మండిపాటు
- విచారణకు అందరూ సహకరించాలని హితవు

## జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో

# పర్యాటకులపై ఉగ్ర దాడి

- కాల్పుల ఘటనలో ఒకరి మృతి, ఆరుగురు పర్యాటకులకు గాయాలు
- పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలో ఘటన
- ఘటనాస్థలానికి చేరుకున్న భద్రతా బలగాలు, వైద్య సిబ్బంది

జమ్ము కశ్మీర్: జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో ఒకరు మృతి చెందగా, ఆరుగురు గాయపడినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఈ సంఘటనతో పహల్గాంలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే, పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్టు వద్ద




మిగతా..2లో



## 'మీరు విధులకు వెళ్లండి.. మీ జీతాలకు నేను గ్యారంటీ'

- నిరసన చేపట్టిన టీచర్లను బుజ్జగించే యత్నం
- ' ఎవరు నిజాయితీ పరులు, ఎవరు కాదు అనే విషయంలో మీకు ఆందోళన వద్దు

# 'మీరు విధులకు వెళ్లండి.. మీ జీతాలకు నేను గ్యారంటీ'

కోల్ కతా: పశ్చిమ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న సుమారు 25 వేల మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది నియామకాలను రద్దు చేస్తూ ఈనెల తొలి వారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో వేల మంది రోడ్డున పడ్డారు. ఈ తీర్పును ఇప్పటికే ఖండించిన పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ.. మరోసారి ఉద్యోగాలు కోల్పోయిన వారికి భరోసా ఇచ్చారు. ' మీ ఉద్యోగాలకు, మీ జీతాలకు నేను గ్యారంటీ' అంటూ మద్దతుగా నిలిచారు. నిరసన చేపట్టిన టీచర్లను బుజ్జగించే యత్నం చేశారు. మిడ్నాపోర్ లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన మమతా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ' ఎవరు నిజాయితీ పరులు, ఎవరు కాదు అనే విషయంలో మీకు ఆందోళన వద్దు. ఉద్యోగం ఉందా.. జీతాలు సరైన సమయానికి పడుతున్నాయా లేదా అనే విషయం గురించే ఆలోచించండి. టీచర్ల నియామాకాల్లో పారదర్శకత సంబంధించి జాబితాను ప్రభుత్వం. కోర్టులు పరిశీలిస్తాయి,. మీ ఉద్యోగాలకు నేను గ్యారంటీ. తిరిగి స్కూళ్లకు వెళ్లి మీ విధులు నిర్వర్తించండి. ఈ విషయం గురించి గత రాత్రి నుంచి చాలాసార్లే మాట్లాడాను. నేను మీతో ఉన్నా' అని మమతా బెనర్జీ తెలిపారు. ఎవరైతే ఉద్యోగాలు కోల్పోయారో వారి తరపున రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలు చేస్తామని, అప్పటివరకూ ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని మమత విజ్ఞప్తి చేశారు. కాగా, వెస్ట్ బెంగాల్‌లో 2016కు సంబంధించి ఉపాధ్యాయ నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 2024లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. నియామకాల్లో భారీ అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్(డబ్ల్యూబీఎస్ఎస్‌సీ)కు అత్యున్నత న్యాయస్థానం తలంటింది. మొత్తం 25,753 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాల్లో అవకతవకలను, లోపాలను ఉద్దేశపూర్వకంగానే కప్పిపుచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ..మొత్తం నియామకాలు చెల్లవని తీర్పు వెలువరించింది. మళ్లీ నియామకాలు చేపట్టాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ఆదేశించింది.

# పార్లమెంటే సుప్రీం.. ఉప రాష్ట్రపతి నోట మళ్లీ అదే తరహా వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి, రాజ్య సభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని సుప్రీంకోర్టు గడువు విధించడంపై ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. అది ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినా సరే!. ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం. రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. కాబట్టి పార్లమెంటే సుప్రీం" అని అన్నారాయన. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం గురించి కూడా ధన్‌ఖడ్ ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. ఇంతకు ముందు తాను చేసిన వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. రాజ్యాంగ కార్యకర్తగా తాను మాట్లాడే ప్రతి మాట అత్యున్నత జాతీయ ప్రయోజనాలకు మార్గనిర్దేశం చేయబడుతుందని అన్నారు. అంతకు ముందు.. "రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు. ప్రజాస్వామ్యశక్తులపై అణుక్షిపణిని సుప్రీంకోర్టు ప్రయోగించరాదు. ఇప్పుడు.. శాసనాలు చేయగలిగే జడ్జీలు మనకు ఉన్నారు! కార్యనిర్వాహక విధులూ వారే నిర్వర్తించేస్తారు. సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు. వారికి మాత్రం ఎలాంటి జవాబుదారీతనం ఉండదు. ఎందుకంటే దేశ చట్టాలు వారికి వర్తించవు" అని ఢిల్లీ హైకోర్టు జడ్జి నోట్ల కట్టల వ్యవహారాన్ని సుప్రీం కోర్టు రాష్ట్రపతికి బిల్లుల విషయంలో గడువు విధించడానికి ముడిపెడుతూ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఓ సీనియర్ న్యాయవాది, పైగా ఉప రాష్ట్రపతి హోదాలో ఉండి ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని ప్రతిపక్షాలు సహా మేధో వర్గం తీవ్రంగా తప్పుబట్టింది. మరోవైపు.. బీజేపీ నేతలు సహా ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై పరోక్షంగా సుప్రీం కోర్టు స్పందించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తాము కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అని బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది.

# సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు వీళ్లే..

ఢిల్లీ: సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు వచ్చింది. ఇక బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించాడు. అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్‌కు 68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి. అయితే ఈసారి టాప్-10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ర్యాంకులు సాధించారు. ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠిలు వరుసగా 6 నుంచి 10 ర్యాంకులు దక్కించుకున్నారు. కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు. తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

# అలా రుణాలు ఇచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దు సజ్జనార్ హెచ్చరిక

హైదరాబాద్: రుణాలిచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దని టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన ట్వీట్ చేశారు. రుణ యాప్ నిర్వాహకులు ఆకర్షణీయమైన ప్రకటనలతో ప్రజలని ఏమారుస్తున్నారని పేర్కొన్నారు. లోన్ రిజిస్ట్రేషన్ పేరుతో ఫోన్ కాంటాక్టులు, గ్యాలరీ ఫొటోలు, ఇతర వివరాలను సేకరించి, రుణం చెల్లించలేని పరిస్థితులు వచ్చినప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేస్తూ వేధిస్తున్నారని తెలిపారు. దీంతో ఎంతోమంది మనోవేదనకు గురై ప్రాణాలు తీసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లోన్ యాప్స్ నిర్వహకులు వేధింపులకు గురిచేస్తే భయపడవద్దని అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ కాల్ చేసి వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏం చేయలేమనే ఆందోళనకు గురికావొద్దని ధైర్యం చెప్పారు. ఇందుకు సంబంధించిన ఒక వార్తా కథనాన్ని కూడా ఆయన తన ట్వీట్‌కు జతపరిచారు.

# మయన్మార్‌లో సైబర్ క్రైమ్ వెట్టిచాకిరి..

## బండి సంజయ్ చొరవతో స్వదేశానికి తెలంగాణ, ఏపీ యువకులు

హైదరాబాద్ : బ్యాంకాక్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మయన్మార్‌లో సైబర్ ఉచ్చులో చిక్కుకుపోయిన ముగ్గురు తెలంగాణ వాసులు, ఒక ఆంధ్రప్రదేశ్ వ్యక్తిని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్వదేశానికి రప్పించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు ఆయన చొరవ తీసుకుని వీరిని భారత్‌కు రప్పించారు. కేంద్ర మంత్రి చొరవతో మయన్మార్‌లో 'సైబర్ క్రైమ్' వెట్టిచాకిరికి గురవుతున్న వారికి విముక్తి లభించింది. బండి సంజయ్ చొరవతో స్వదేశానికి చేరుకున్న బాధితుల్లో రంగారెడ్డి జిల్లా కోహెడకు చెందిన రాకేష్ రెడ్డి, ఏ. శివశంకర్, కరీంనగర్ జిల్లాకు చెందిన కానూరి గణేశ్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆకుల గురు యువ కిశోర్ ఉన్నారు. వివరాల్లోకి వెళితే, అధిక వేతనాలతో బ్యాంకాక్‌లో ఉద్యోగాలంటూ కొందరు బ్రోకర్లు ఈ యువకులను నమ్మించారు. తీరా వారిని మయన్మార్‌కు తరలించి, అక్కడ సైబర్ మోసాలు చేసేందుకు బలవంతం చేశారు. రోజుకు 16 గంటల పాటు పనిచేయించుకుంటూ, ఎదురు తిరిగితే చిత్రహింసలకు గురిచేసేవారని బాధితులు వాపోయారు. కోహెడకు చెందిన రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ, తమను జగిత్యాలకు చెందిన వంశీకృష్ణ అనే ఏజెంట్ మోసం చేశాడని చెప్పారు. అక్కడకు వెళ్లాక పని చేయనన్నందుకు తన పాస్‌పోర్ట్ లాక్కుని, ఆహారం కూడా పెట్టకుండా హింసించారని, చివరకు దొంగలుగా చిత్రీకరించి అక్కడి ఆర్మీకి అప్పగించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తనలాంటి బాధితులను బండి సంజయ్ చాలామందిని రక్షించారని తెలుసుకుని, తన తండ్రి ద్వారా కేంద్ర మంత్రి కార్యాలయాన్ని సంప్రదించామని రాకేశ్ రెడ్డి తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే బండి సంజయ్ స్పందించి, విదేశాంగ శాఖ అధికారులతో సమన్వయం చేసి తమను విడిపించేందుకు చర్యలు తీసుకున్నారని, ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఇంకా అనేక మంది తెలుగు రాష్ట్రాల యువతతో పాటు వందలాది భారతీయులు మయన్మార్‌లో ఇలాంటి సైబర్ వెట్టి చాకిరిలో చిక్కుకున్నారని సమాచారం ఉందని, వారిని కూడా సురక్షితంగా రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. యువత ఇలాంటి బ్రోకర్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు.

# పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వమే పూర్తి చేస్తుంది..

అమరావతి: ఏలూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకమైన రేషన్ విధానాన్ని అమలు చేస్తున్నాం అని తేల్చి చెప్పారు. కానీ, గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో రేషన్ మాఫియా విచ్చలవిడిగా కొనసాగింది అని ఆరోపించారు. ఇప్పుడు, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితిని చక్కబెడుతున్నాం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎంత అరాచకం జరిగిందో ప్రజలకు బాగా తెలుసు అని పేర్కొన్నారు. కాగా, పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుంది.. నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చారు.

# "రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు

మొదటి పేజి తరువాయి



మొదటి సారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా. ఒక వ్యక్తిని ఇరికించడానికి కేసులు క్రియేట్ చేస్తున్నారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. రాష్ట్రం ఎటువైపు వెళ్తుందో అర్థం కావడం లేదు. రాష్ట్రంలోని వ్యవస్థలను దిగజారుస్తున్నారు. దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారు. ప్రభుత్వం ఇలా పోతే రాష్ట్రంలో అరాచకం తప్ప ఏం మిగలదు. .. ఎంపీ మిథున్ రెడ్డిని కూడా టార్గెట్ చేశారు. ఎలాగైనా మిథున్‌రెడ్డిని ఇరికించాలని చూస్తున్నారు. కాలేజీ రోజుల్లో చంద్రబాబును పెద్దిరెడ్డి ఎదురించారు. కాబట్టే పెద్దిరెడ్డి కుటుంబంపై చంద్రబాబు కక్ష పెంచుకున్నారు. లేని ఆరోపణలు, తప్పుడు సాక్ష్యాలు సృష్టించి పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు. బాబు హయాంలో లిక్కర్ స్కాంపైనా గతంలో సీఐడీ కేసు పెట్టింది. మనం తెచ్చిన లిక్కర్ పాలసీ విప్లవాత్మకమైంది. ప్రైవేట్ దుకాణాలు తీసేసి ప్రభుత్వమే నిర్వహించింది. లిక్కర్ అమ్మకాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా? అమ్మకాలు పెంచితే లంచాలు ఇస్తారా? ఈ అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.." అని పీఏసీ సభ్యులను ఉద్దేశించి వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. "విశాఖలో రూ.3వేల కోట్ల భూమిని ఊరు పేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు రూ.1500-2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. రూ.36వేల కోట్ల పనులను ఇప్పుడు రూ.77 వేలకు పెంచారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదు. గతంలో అనేకసార్లు నేను చెప్పాను. గతంలో మనం చేసినట్టుగా ఎందుకు బటన్‌లు నొక్కలేదు అని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడంలేదు. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి. కాని, దేశవ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు? మన ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయి. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారు. రూ.3500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారు? ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంలేదు. ప్రతి క్వార్టర్‌కు రూ.700 కోట్లు ఇవ్వాలి. ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన కింద రూ.3900 కోట్లు బకాయి గత ఏడాది పెట్టారు. ఇప్పుడు ఈ ఏడాది ప్రారంభమైంది. మళ్లీ ఈ ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్ కలుపుకుంటే రూ.7వేల కోట్లకు గాను రూ.700 కోట్లు ఇచ్చాడు. ఏ రైతుకు గిట్టుబాటు ధరలేదు. పెట్టుబడి సహాయం లేదు. ఉచిత పంటల బీమా లేదు. వ్యవస్థల్లో పారదర్శకత లేదు. పెన్షన్లు నాలుగు లక్షలు తగ్గించాడు. కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చింది లేదు. ఎక్కడ చూసినా రెడ్‌బుక్ పాలనే కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో %జూజ% గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉంటుంది. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు మమేకం కావాలి. జిల్లా అధ్యక్షులను సమన్వయం చేసుకోవాలి. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యాన్ని అందించాలి.

మొదటిసారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా: వైఎస్ జగన్

..పార్టీ అధికారంలోకి వస్తుంది.. మరింతగా ప్రజలకు సేవలందిస్తుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. పార్టీకి చెందిన ప్రతీ కార్యక్రమాన్ని మనది అనుకుని చేసుకోవాలి. అందర్నీ కలుపుకుంటూ ముందుకు వెళ్లాలి. మన పార్టీకి పెద్దగా మీడియా లేదు. టీడీపీకి పత్రికలు, అనేక ఛానళ్లు ఉన్నారు. సోషల్ మీడియాలో వారికి ఉన్మాదులు ఉన్నారు. అందుకనే గ్రామస్థాయిలో కార్యకర్తను తయారు చేయాలి. అన్యాయాలను ఎదిరించడానికి, ప్రజల ముందు పెట్టడానికి ఫోన్ అనే ఒక బ్రహ్మాండమైన సాధనాన్ని వాడుకోవాలి. దీనిపై అందరికీ అవగాహన కల్పించాలి. కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు మనపై ఇప్పటి మాదిరిగానే మనపై తప్పుడు ప్రచారాలు, దుర్మార్గపు ప్రచారాలు చేశారు. కాని ప్రజలు మనల్ని నమ్మారు, ఆశీర్వదించారు. ఇప్పుడు కూడా చంద్రబాబుపై వ్యతిరేకతను మూసేయడానికి వాళ్ల మీడియా ప్రయత్నిస్తుంది. కాని ప్రజల తీర్పే అంతిమం. వాళ్లిచ్చే నిర్ణయాన్ని ఎవ్వరూ మార్చలేరు. రాష్ట్రాన్ని ఒక భయంలో పెట్టి, పాలన కొనసాగించాలన్న చంద్రబాబు నాయుడి ధోరణిపై కచ్చితంగా ప్రజలు తగిన రీతిలో స్పందిస్తారు. చంద్రబాబు పెడుతున్న కేసులకు ఏమవుతుంది? జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితులు లేకుండా చేశారు. కానీ ప్రజలు ఆశీర్వదించారు. ఇవాళ ప్రతి గ్రామంలో మన పార్టీ ఉంది. ఎవ్వరూ ఆపలేరు. ఈ ప్రభుత్వం ఎన్నికేసులు పెడితే, ప్రజలు అంతా స్పందిస్తారు. కలియుగంలో రాజకీయాలు ఈ రీతిలోనే ఉంటున్నాయి. కాని, భయపడి రాజకీయాలు మానుకుంటారు అనుకోవడం పొరపాటు. ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, పన్నాగాలు తాత్కాలికం. మన పార్టీకి ఉన్న విలువలు, విశ్వసనీయత మనల్ని ముందుండి నడిపిస్తాయి. ప్రజలకు చేసిన మంచి ఇంకా ఆయా కుటుంబాల్లో బతికే ఉంది. ఈ మేరకు పీఏసీ సభ్యులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయాలి. వారిలో స్ఫూర్తిని నింపాలి. కష్టాలనుంచే నాయకులు ఎదుగుతారు. ప్రతిపక్షంలో మనం చేసే పోరాటాలను ప్రజలు గుర్తిస్తారు. ఆశీర్వదిస్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన చేసే పోరాటాలు, ప్రజా సమస్యలపట్ల స్పందిస్తున్న తీరును ప్రజలు గుర్తిస్తారు. ఒక పార్టీకి నాయకుడిగా వారి పనితీరు కూడా నా దృష్టికి వస్తుంది. ఇంకా టైముందిలే, తర్వాత చూద్దాంలే అన్న ధోరణి వద్దు. పార్టీలో అత్యున్నత స్థాయిలో ఉన్న మీరు స్పందిస్తే, ఆ సంకేతం పార్టీ శ్రేణులకూ వెళు_ంది, ప్రజల్లోకి వెళ్తుంది. ఈ మూడు సంవత్సరాలు కూడా ప్రజల్లోకి ఉధృతంగా వెళ్లాలి. ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నించాలి.. పోరాటం చేయాలి. ఎలాంటి రాజీపడొద్దు. ప్రతి సమావేశంలోనూ అజెండాను నిర్దేశించుకుని దానిపైన డిస్కషన్ చేయాలి. పార్టీకి సూచనలు చేయాలి. పార్టీ ఐక్యంగా ఉండి, పార్టీ కార్యక్రమాలను బలోపేతంగా ముందుకు తీసుకెళ్లాలి. ఏ జిల్లాలో ఏ సమస్య వచ్చినా, ఆ సమస్య మనది అనుకుని దాని పరిష్కారం కోసం ప్రయత్నించాలి. వెంటనే కమిటీలు ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్లాలి. ఎవరో ఏదో ఆదేశాలు ఇస్తారని వెయిట్ చేయాల్సిన అవసరం లేదు, ప్రజలకు అండగా ఉండడం, పార్టీని బలోపేతం చేయడం అన్నది ముఖ్యం" అని వైఎస్ జగన్ చెప్పారు.

# మీ లేఖను చారిత్రక నగరంలో చదివాను

మొదటి పేజి తరువాయి



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మొదలు రోహిత్ వేముల వరకు ఎంతో మంది ఎదుర్కొంటున్న వివక్షకు చరమగీతం పాడేలా, భవిష్యత్తులో మరెవరికీ ఇలాంటి అన్యాయం జరగకుండా ఈ కొత్త చట్టం దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ లేఖను ఎక్స్ వేదికగా పంచుకుని, తాను చారిత్రక హిరోషిమా నగరంలో ఉన్నానని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విగ్రహాన్ని సందర్శించే సమయంలో రాహుల్ గాంధీ లేఖను చదివానని తెలిపారు. రాహుల్ గాంధీ స్ఫూర్తిదాయకమైన పిలుపు తనను బలంగా తాకిందని, గర్వించదగిన భవిష్యత్తును రూపొందించడంలో ఆయన ఆలోచనలు, భావాల స్ఫూర్తితో ముందుకు వెళతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దళిత విద్యార్థులకు విద్యాసంస్థల్లో వివక్ష ఎదురవకుండా రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని రాహుల్ గాంధీ ఇటీవల కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు, నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుక్కులకు సూచించారు.

# భారత్ కు ఎఫ్-35 యుద్ధ విమానాలు అందించేందుకు సిద్ధం

మొదటి పేజి తరువాయి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీల దార్శనికతను సాకారం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. అమెరికా, భారత్ రెండూ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటున్నారని వాన్స్ స్పష్టం చేశారు. భారత్‌తో న్యాయమైన వాణిజ్య భాగస్వామ్యాన్ని ట్రంప్ ప్రభుత్వం కోరుకుంటుందని, భాగస్వామ్య దేశాలతో మంచి ఒప్పందాలు చేసుకోవడానికి అమెరికా సిద్ధంగా ఉందని వాన్స్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. భారత్‌కు అమెరికా ఇంధనంతో పాటు, అత్యాధునిక ఎఫ్35 యుద్ధ విమానాలను విక్రయించడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సోమవారం రాత్రి ఢిల్లీ నుంచి జైపూర్ చేరుకున్న జేడీ వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్, వారి ముగ్గురు పిల్లలు ఇవాన్, వివేక్, మిరాబెల్‌లకు రాజస్థాన్ ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. మంగళవారం ఉదయం వారు చారిత్రక ఆమెర్ కోటను సందర్శించారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఉప ముఖ్యమంత్రి దియా కుమారి వారికి స్వాగతం పలికారు. అలంకరించిన ఏనుగులు, రాజస్థానీ సంప్రదాయ నృత్యాలు, కళారూపాలతో వాన్స్ కుటుంబానికి ఆత్మీయ ఆహ్వానం లభించింది. వారి పర్యటన నేపథ్యంలో ఆమెర్ కోటను సందర్శకులకు 24 గంటల పాటు మూసివేశారు. అంతకుముందు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ విస్తృత స్థాయి చర్చలు జరిపారు. రక్షణ సహకారం, ఇంధనం, ఆధునిక సాంకేతికతలు, వాణిజ్య సంబంధాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఇరు దేశాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించడాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. భారత్‌కు తాము భాగస్వాములుగా వచ్చామని, సంబంధాలను బలోపేతం చేసుకోవడమే తమ లక్ష్యమని జైపూర్ ప్రసంగంలో వాన్స్ అన్నారు. "గతంలో కొన్నిసార్లు వాషింగ్టన్ ప్రధాని మోదీకి బోధించే వైఖరితో వ్యవహరించింది. మేము దానికోసం ఇక్కడకు రాలేదు," అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీకి ఉన్న ప్రజాదరణ అమోఘమని, ఆయన రేటింగ్‌లు తనకు అసూయ కలిగించేలా ఉన్నాయని తాను మోదీతో అన్నట్లు వాన్స్ తెలిపారు.

# ఢిల్లీలో బిజీబిజీగా చంద్రబాబు... కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ

మొదటి పేజి తరువాయి



సమావేశంలో ప్రధానంగా పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన నిధుల విడుదల, పనుల పురోగతిపై చర్చించినట్లు సమాచారం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు తొలి దశను పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రిని కోరారు. అనంతరం, పోలవరం ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రావాల్సిందిగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అలాగే, రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించడంలో కీలకమైన బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయడంతో పాటు, అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గోదావరి వరద జలాలను పోలవరం ప్రాజెక్టు ద్వారా తరలించి, పెన్నా నదితో అనుసంధానించే బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం లభిస్తే రాయలసీమ నీటి కష్టాలు తీరతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఏపీ ప్రభుత్వం ఆశిస్తోంది.

# అరెస్టులు పారదర్శకంగానే జరుగుతున్నాయన్న అనిత

అమరావతి: మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్, ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్‌పై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో కొందరు అధికారులు అప్పటి రాజకీయ నాయకులను, ముఖ్యమంత్రిని మెప్పించడం కోసం నిబంధనలకు విరుద్ధంగా పనిచేసి ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు. కాదంబరి జెత్వానీ అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జరిగిన విచారణలో లభించిన ఆధారాలతోనే చట్ట ప్రకారం ఆంజనేయులును అరెస్ట్ చేశారని, ఇందులో ఎలాంటి కక్ష సాధింపు లేదని ఆమె స్పష్టం చేశారు. గతంలో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, తమ ప్రభుత్వంలో ఏ అధికారికి అలాంటి పరిస్థితి రాలేదని మంత్రి అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము ఎన్నో కేసులు, ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కానీ ఏ అధికారిపైనా కక్ష సాధించలేదని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అధికారులు ఎందుకు చట్టం ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుందో ఆ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. తప్పులు చేయించి, ఇప్పుడు అధికారులు ఇబ్బందుల్లో ఉంటే కనీసం పక్కన నిలబడకుండా వారి వ్యక్తిత్వం గురించి మాట్లాడటం సరికాదని విమర్శించారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మంత్రి అనిత అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం ఐదేళ్లపాటు కొనసాగిందని, అచ్చెన్నాయుడు నుంచి పట్టాభి వరకు ఎందరో టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించారని, చివరికి డీజీపీ కార్యాలయం పక్కనే ఉన్న టీడీపీ కార్యాలయంపై దాడి జరిగినా సమర్థించుకున్నారని ఆమె గుర్తు చేశారు. పాత్రికేయులు, సోషల్ మీడియా కార్యకర్తలు, అమరావతి మహిళలను కూడా సీఐడీ ద్వారా వేధించారని అనిత ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా, ఎక్కడైనా శవం కనిపిస్తే జగన్ రోడ్లపైకి వస్తున్నారని ఆమె విమర్శించారు. తమ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉందని, చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో బాధితుడి కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు పునర్విచారణకు ఆదేశాలు ఇచ్చామని, చట్టం తనపని తాను చేసుకుపోతుందని మంత్రి అనిత పేర్కొన్నారు. ఆధారాలు లభించిన తర్వాతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, విచారణకు అందరూ సహకరించాలని ఆమె కోరారు.

# వాటే వెల్‌కమ్.. సౌదీలో ప్రధాని మోదీకి అదిరిపోయే స్వాగతం..

ఢిల్లీ: ప్రధాని మోదీకి సౌదీలో అదిరిపోయే వెల్ కమ్ లభించింది. గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రధాని మోదీకి వెల్ కమ్ చెప్పింది సౌదీ. ఫైటర్ జెట్స్ తో గ్రాండ్ గా స్వాగతం పలికింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు ఎస్కార్ట్ గా దానిని అనుసరించి గౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటిందనే అభిప్రాయం వ్యక్తం చేసింది విదేశాంగ శాఖ. రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోదీ సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలో పేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ మధ్య ఇటీవల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ మంగళవారం ఉదయం సౌదీ అరేబియా పర్యట నకు వెళ్లారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, ప్రజల మధ్య సంబంధాలతో సహా రెండు దేశాలు పరస్పరం ప్రయోజనకరమైన, గణనీయమైన భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసుకున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో జరిగే సమావేశంలో వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, రక్షణ సహకారం, ప్రాంతీయ భద్రత, కనెక్టివిటీ తదితర అంశాలపై ప్రధాని మోదీ చర్చించే అవకాశం ఉందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాలు సహకారాన్ని బలోపేతం చేయడానికి అనేక ఒప్పందాలను ఖరారు చేస్తాయని భావిస్తున్నారు. ఈ పర్యటనలో మోదీ, మహమ్మద్ బిన్ సల్మాన్ ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్య మండలి రెండవ సమావే శానికి సహ అధ్యక్షత వహిస్తారని మిస్రీ చెప్పారు. సల్మాన్ సౌదీ ప్రిన్స్ తో జరిగే సమావేశంలో భారత యాత్రికుల కోటాతో సహా హజ్‌కు సంబంధించిన అంశాలపైనా ప్రధాని మోదీ చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 'మా ప్రభుత్వం వచ్చాక మిమ్మల్ని వదిలిపెట్టం'..

హైదరాబాద్: తెలంగాణ పోలీసులు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో తెలంగాణ ప్రభుత్వ తీరుపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. లగచర్లలో భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు న్యాయబద్ధంగానే ఉన్నా, భూసేకరణ సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు మాత్రం చట్టప్రకారం లేదని దుయ్యబట్టింది. ఈ మేరకు నివేదికను విడుదల చేసింది. ఎన్‌హెచ్ఆర్‌సీ నివేదిక విడుదలతో లగచర్ల బాధితులు హైదరాబాద్ నందినగర్‌లో కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, సీఎంగా సిగ్గుపడాలి. లగచర్లలో మహిళలపై దాడి చేశారు. బాధితుల పక్షాన ఎన్‌హెచ్ఆర్‌సీని సంప్రదించాం. పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీం కోర్టుకు వెళతాం. లగచర్లలో ఓవర్ యాక్షన్ చేసిన అధికారులను వదలం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శిక్షిస్తాం' అని హెచ్చరించారు.

# జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్ర దాడి

మొదటి పేజి తరువాయి

ఒక పర్యాటక రిసార్టు వద్ద ఈ దాడి జరిగింది. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాల ద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుంది. ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు, వైద్య బృందాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడిన పర్యాటకులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం -23 -ఏప్రిల్-2025

# నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం...

### ఎండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం....
### ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు....
### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: ఏప్రిల్ 22.నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ,సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన, అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , రామగిరి తహసిల్దార్ సుమన్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## నేడు మండల సర్వసభ్య సమావేశం..



పొన్నూరు ఏప్రిల్ 22. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా, పొన్నూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 23వ తేదీన జరగనున్నట్లు మండల అభివృద్ధి అధికారి జి. చంద్రశేఖర రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ భవనం పద్మలీల ఆధ్వర్యంలో ఈ సర్వసభ్య సమావేశం జరుగునని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో పాటు వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొంటారని మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు ఈ సమావేశానికి హాజరవ్వాలని కోరారు..

## ఏం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పనులకు వచ్చేవారు జంకర్డు వేట తీసు కొని రావాలి



నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : నిజాంపట్నం మండల పరిధిలో ఉన్న బౌర్రావరిపాలెం మరియు కూచినపూడి గ్రామంలో జరుగుతున్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ఎన్ నాగలక్ష్మి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది అందులో భాగంగా పనికి వచ్చే ప్రతి ఒక్కరూ తమ వెంట జాబ్ కార్డు మరియు పనిముట్లు వెంట తీసుకురావాలని అలాగే వేసవికాలం దృష్ట్యా ఎండలు ఎక్కువ వున్నందున ప్రతి ఒక్కరి తమ వెంట మజ్జిగ లేక మంచినీరు డబ్బాలు వెంట తెచ్చుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో ఎవరికైనా జాబ్ కార్డు లేని వారు ఉంటే వారు తమ ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ మరియు పోస్టల్ బ్యాంక్ అకౌంట్ తీసుకొని గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చి జాబ్ కార్డ్ చేయించుకోవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఏలు జాఫర్ మురళీ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ మురళి పాల్గొన్నారు

## పదేళ్ల పిల్లలకూ బ్యాంక్ అకౌంట్లు.. ఆర్బీఐ అనుమతి




( జనం రిపోర్టర్ ) : మైనర్లకు బ్యాంక్ అకౌంట్లు ఇవ్వరు. ఇప్పటివరకు గార్డియన్ ఎవరైనా ఉంటే మైనర్లకు అకౌంట్లు తెరవొచ్చును. కానీ తాజాగా ఆర్బీఐ పదేళ్ల వారు కూడా అకౌంట్లు ఓపెన్ చేసుకోవచ్చని చెప్పింది. దీనిపై మార్గదర్శకాలను విడుదల చేసింది. మీ పిల్లలకు పదేళ్లు ఉన్నాయా...అయితే ఇక మీదట హ్యాపీగా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేసుకోవచ్చును. 10 ఏళ్లు పైబడిన మైనర్లు బ్యాంక్ ఖాతాలు స్వయంగా ఆపరేట్ చేసుకునేందుకు ఆర్బీఐ అనుమతించింది. దాంతో పాటూ తల్లిని సంరక్షకురాలుగా పెట్టుకుని ఖాతాలు తెరిచేందుకు కూడా అనుమతించింది. అయితే దీనికి సంబంధించిన నిబంధనలు, ఖాతాలో నిల్వ మొత్తాన్ని రిస్క్ ఫ్యాక్టర్ ను దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు నిర్వహించవచ్చని ఆర్బీఐ తెలిపింది. దీనికి సంబంధించిన నియమ నిబంధలన్నింటీని తప్పనిసరిగా ఖాతాదారులకు తెలియజేయాలని అంది. మైనారిటీ తీరిన అనంతరం ఖాతాదారు వద్ద తాజాగా నమూనా సంతకాలు తీసుకుని రికార్డుల్లో భద్రపరచాలని తెలిపింది. మైనర్ల ఖాతాలపై ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏటీఎం/డెబిట్ కార్డు, చెక్ బుక్ లాంటి అదనపు సదుపాయాలు కల్పించే విషయంలో నిర్ణయాధికారం బ్యాంకులదేనని ఆర్బీఐ చెప్పింది. బ్యాంకుల కంట్రోల్ లోనే ఖాతాలు..అయితే మైనర్ల ఖాతాల మీద బ్యాంకులు ఎప్పుడూ కంట్రోల్ ఉండేలా చూసుకోవాలని ఆర్బీఐ సూచించింది. వారి ఖాతాల్లో కనీస నిల్వ తగినంతగా ఉండేలా చూడాలని...ఎప్పుడూ ఓవర్ డ్రా చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఓవర్ డ్రా చేయడానికి అనుమతి ఇవ్వకూడదని తెలిపింది. జూలై 1 నుంచి ఈ రూల్స్ ను అమలు చేయాలని బ్యాంకులను ఆర్బీఐ ఆదేశించింది.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా




అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలోమంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ మండల అధ్యక్షులు కె .శంకర్ లు మాట్లాడుతూ ఫిబ్రవరి 8.నుంచి ఉపాది పనులు చేస్తున్న కూలీలకు వేతనాలురాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశం రోజు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల ను అందుబాటులో ఉంచాలని, పని ప్రదేశంలో ప్రతిరోజు మంచి నీరుఅందిచ్చే%శీ%దుకు గ్రామీణ అభివృద్ధి ద్వారా నిధులు ఉన్న పంచాయతీ కార్యదర్శులునీటి వసతి ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. వారం వారం చేసిన పనులకు పే స్లిప్పు లు ఇవ్వడం లేదని ఇది సరైంది కాదని విమర్శించారు. టెంట్లు, గడ్డ పారాలు,తట్ట బుట్టలకు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లకు ప్రభుత్వం వెంటనే టెండర్లు పిలిచి ప్రతి గ్రామం లో పంపిణి చేయాలనీ కోరారు. ఏడాదికి 200పని దినాలు. కొలతలతోసంబంధం లేకుండా నేరుగా రోజు కూలి 600.రూపాయలు ఇవ్వాలని డీమాండ్ చేశారు. కొత్త గా జాబ్ కార్డుల మంజూరు కు ప్రతి వారం లో ఒక రోజు గ్రామ పంచాయతీ ల వద్ద దరఖాస్తు లు స్వీకరించాలని కోరారు. అనంతరం ఎంపీ ఓ నరసింహులు, ఏపీవో రఘుపతి రెడ్డి లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మోహన్ చిట్టెమ్మ షేక్ అహ్మద్ నర్వ చంద్రమ్మ అనంతమ్మ అలివేల. కొత్తపల్లి చిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భూమి రి సర్వే పై వచ్చిన వివాదాన్ని పరిష్కరించిన ఆర్డీవో తాసిల్దార్




రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామం నందు రి సర్వే ప్రక్రియలో భాగంగా సుమారు 102 ఎకరాలు రైతులు అభ్యంతరం తెలిపినందున గ్రౌండ్ ట్రూథింగ్ చేయకుండా ఆపడం జరిగింది . దానివల్ల రీ సర్వే ప్రక్రియ ఆగడం జరిగింది అందువలన ఈరోజు ముత్తుపల్లి గ్రామం నందు నిజాంపట్నం మండల తాసిల్దారు అధ్యక్షతన రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి మీటింగ్ పెట్టి సదరు రైతులతో సమస్యకు సంబంధించి కులంకషంగా చర్చించి ఆ గ్రౌండ్ చేయుటకు రైతులను ఒప్పించి రీసర్వే ప్రక్రియను ప్రారంభించడం జరిగినది. సదరు ప్రక్రియను దగ్గరుండి మండల తాసిల్దారు శ్రీనివాసరావు పర్యవేక్షించి జరిగినది సదర్ కార్యక్రమం నందు మండల సర్వేయర్ విజయ చార్లెస్ గ్రామ గ్రామ రెవెన్యూ అధికారి వేణు, పవన్ మరియు గ్రామ సర్వేర్లు పాల్గొన్నారు...

## ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కృషి అభినందనీయం




అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 22 ( జనం రిపోర్టర్ ) :మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 916, 917 సర్వే నంబర్ లో 150పడకల ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించి అక్కడే నిర్మాణం చేపట్టాలని గత కొన్ని మాసాల నుండి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చేస్తున్న ప్రయత్నం కొలిక్కి వచ్చిందని.. అతి త్వరలో పనులు ప్రారంభించి, శరవేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ..150 పడకల ఆసుపత్రి నిర్ధారిత స్థలం.. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పరిధిలోనిదని మక్తల్ పాలన చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రభుత్వ సంస్థకు సంబంధించినటువంటి ఆస్తి మరో ప్రభుత్వ సంస్థకు పదలాయింపు జరగడం ఇదే తొలిసారి అని , ఇందులో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి ఎనలేనిదని కొనియాడారు. ప్రభుత్వపరంగా అన్ని అనుమతులతో కూడిన ప్రొసీడింగ్ ఉత్తర్వులు హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్ కు అందించడం జరిగిందని, అతి త్వరలో 150 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా ప్రారంభించుకునేందుకు అన్ని విధాల పాలన పరమైన అనుమతులు రావడం పట్ల హర్ష వ్యక్తపరిచారు. అతి త్వరలో ఆసుపత్రి పనులు ప్రారంభించి, శరవేగంగా పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. మీడియా సమావేశంలో నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, బి .గణేష్ కుమార్, సాయి ఫైనాన్స్ శీను, ఏ. రవికుమార్, కట్ట వెంకటేష్, గాయత్రి అనిల్ కుమార్, హనుమంతు, జుట్ల అంజప్ప, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యవసాయ కూలికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12000 ఇవ్వాలి



ఆత్మకూర్/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 22/ ( జనం రిపోర్టర్ ) : వ్యవసాయ కూలీలకు10 వారాలు పెండింగ్ బిల్లులు చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఆత్మకూరు మండలంలోని పిన్నంచెర్ల బాలకృష్ణ పురం గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలతో కలిసి వారి సమస్యలను అడిగి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అందరికీ 12,000 రూపాయలు ఇవ్వాలి భూమి లేని కూలీలందరికీ పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల పని దినాలను తగ్గించింది వాటిని వాటిని పెంచాలి బడ్జెట్ను కూడా పెంచాలి కూలీలకు పనిముట్లను ఇవ్వాలి వారం వారం బిల్లులు చెల్లించాలి వ్యవసాయ కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలి ఇండ్లు లేని కూలీలందరికీ ఇంటర్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## పదవి విరమణ పొందిన రుషేంద్రమణి కి ఘన సన్మానం



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : ఉపాధ్యాయురాలిగా రుషేంద్రమణి అంకితభావంతో,చురుకుగా 36 సంవత్సరముల విద్యా బోధనను విజయవంతంగా నెరవేర్చారని,శాంతి స్వభావముతో క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన అందించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ కొనియాడారు.మండలంలోని రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం రోజున పదవి విరమణ పొందుతున్న రుషేంద్రమణి కి సన్మాన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ చొప్పదండి ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కే.సుధాకర్,స్కూల్ కాంప్లెక్స్ రుక్మాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్,రుక్మాపూర్ మాజీ సర్పంచ్ కర్రె శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ ముద్దసాని రంగన్న,శ్రీనివాసరావు,రాజయ్య,దామోదర్,రంగోజు శ్రీనివాస్,జ్యోతి,యశోద,పుష్పలత,ఇందిరా,సముద్రాల అంజయ్య,శ్రీవాణి,శారదా,సురేందర్,మల్లికార్జున్,ఉమాదేవి,శాంతి కిరణ్ హరిచరణ్,శ్రీనివాసరెడ్డి,వేణు,సాయన్న వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఆర్పిలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో పశువైద్యాధికారి సడిగే రామకృష్ణ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ కొరకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పశు పోషకులకు పశువుల వ్యాధులపై పలు సూచనలు చేశారు. 108 పశువులకు ఈ శిబిరంలో టీకాలు వేసినట్లు డాక్టర్ రామకృష్ణ తెలియజేశారు.కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది లక్ష్మీ, గోపాల మిత్ర శ్రీనివాస్,పశుమిత్ర స్వప్న ,నవీన్ పశువులకు చికిత్స అందజేశారు. కార్యక్రమంలో చొప్పదండి ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రైతులు మామిడి కనకయ్య, గోపు జనార్దన్ రెడ్డి,బసరవేణి రాజయ్య, గంగయ్య తదితరులు పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించారు.

## ఫిజియోథెరపీతో అంగవైకల్యం దూరం..





పొన్నూరు ఏప్రిల్ 22.జనం రిపోర్టర్:ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయించటం ద్వారా అంగవైకల్యం దూరం అవుతుందని ఫిజియోథెరపీ డాక్టర్ జి.ప్రియదర్శిని అన్నారు. మంగళవారం పొన్నూరు పట్టణంలోని భవిత కేంద్రంలో జరిగిన ప్రత్యేక ఫిజియోథెరపీ క్యాంపు పాల్గొని మాట్లాడారు. చిన్నారులకు ఫిజియోథెరపీ చేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపులను తల్లిదండ్రులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. భవిత కేంద్రం లో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు వివిధ పథకాల ద్వారా వైద్య సహాయంతో పాటు విద్యను అందిస్తారని భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు బి విజయ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## కృష్ణానది పుష్కర ఘాటులో పడి వృద్ధురాలు మృతి



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా రేపల్లె మండలం పెనుముడి పుష్కర ఘాట్ లో పడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది సీఐ మల్లికార్జునరావు కథనం ప్రకారం మృతురాలు వివరాలు. తెలియజేశారు ..పోలూరి ధనలక్ష్మి %ఎ/ శీ% కృష్ణ మూర్తి, 74 సంవత్సరములు, గారపాడు గ్రామము, వట్టిచేరుకూరు మండలము.గుంటూరు జిల్లా. మృతురాలు నిన్న సాయంత్రం సమయములో పెనుముడి గ్రామము కృష్ణా నది పుష్కర్ ఘాట్ వద్ద కు వచ్చినట్లు ఈ రోజు నది లో చనిపోయి ఉన్నట్లు, మృతురాలి తాలూకా వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లిఖార్జునరావు తెలిపినారు...

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం -23 -ఏప్రిల్-2025

## పొన్నూరులో కామ్రేడ్ లెనిన్ జయంతి వేడుకలు..



పొన్నూరు ఏప్రిల్ 22 .జనం రిపోర్టర్:సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేసి శాస్త్రీయ సోషలిస్టు సమాజాన్ని ఈ భూమిపై మొదట నిర్మించిన వ్యక్తి కామ్రేడ్ వీఐ లెనిన్ అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. కామ్రేడ్ వీఐ లెనిన్ జయంతి సందర్భంగా మంగళవారం గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం సిపిఐ కార్యాలయం వద్ద ఆయన జయంతి ఘనంగా నిర్వహించారు. మొదట లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశానికి షేక్ అజీమ్ అధ్యక్షత వహించగా ఆరేటి మాట్లాడుతూ లెనిన్ 1870 సంవత్సరం ఏప్రిల్ 22న రష్యాలోని సింబర్స్క్ పట్టణంలో జన్మించారని ప్రపంచంలో మొదటగా సోషలిస్టు విప్లవాన్ని సాధించినవాడని దోపిడీ రహిత సమాజాన్ని స్థాపించిన మహానేత విఐ లెనిన్ అని అన్నారు .ప్రజానాట్యమండలి ప్రముఖ గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ లెనిన్ ఉద్యమకాల%శీ% లో 10 సం.లకు పైగా ప్రవాస జీవితం గడిపారని 1917 లో రష్యాలో సోషలిస్టు విప్లవం విజయవంతం చేసిన గొప్ప విప్లవకారుడని అన్నారు .లెనిన్ ప్రపంచానికి శ్రామిక వర్గానికి ఒక నినాదం అందించారు. అదేమంటే ఏ నినాదం వెనుక ఏ వర్గ ప్రయోజనాలు దాగున్నాయో తెలియనంత కాలం ప్రజలు మోసపడుతూనే ఉంటారని లెనిన్ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు షేక్ ఫక్రుల బేగ్ , రాజు ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క లారీ సరే.. మిగతా లారీల సంగతేమిటి సార్..



పొన్నూరు ఏప్రిల్ 22 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు ప్రాంతంలో గత నెల రోజుల నుండి పగలు ,రాత్రి తేడా లేకుండా అక్రమంగా మట్టి రవాణా యదేచ్ఛగా తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో గతవారం ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు పొన్నూరు మండల తహసిల్దార్ మహమ్మద్ జియాఉల్ హక్ ఆదేశాల మేరకు మట్టి తరలిస్తున్న టర్బో లారీని అదుపులోకి తీసుకొని పోలీసులకు స్వాధీనం చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. పదుల సంఖ్యలో లారీలు పట్టణ ప్రాంతం నుంచి పచ్చలతాడిపర్రు గ్రామ శివారులో వెలసిన లే అవుట్ కు తరలిస్తున్న వాటిని చూచి చూడనట్లు వ్యవహరించటం ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టన్నుల కొద్ది మట్టిని తరలిస్తు పట్టణంలో ప్రజా రవాణాకు అడ్డంకులు సృష్టిస్తూ మితిమీరిన వేగం తో లారీలు ప్రయాణిస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు" షరా మామూలే "అన్న చందనంగా తయారయ్యారు. మొక్కుబడిగా ఒక్క లారీని అదుపులోకి తీసుకొని అక్రమ మట్టి రవాణాను అదుపు చేసామని బేరాలు పలుకుతున్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు విచారించి చర్యలు తీసుకొని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన అమరచింత ఆణిముత్యాలు





అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అమర చింత విద్యార్థులు తమ సత్తా చాటారు. అమరచింత పట్టణానికి చెందిన కేశం శ్రీలన్ గౌడ్ కూతురు ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాల్లో రిశ్విత నారాయణ కాలేజ్ ఎంపీసీ విభాగంలో 1000/989 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. ఇది అమరచింతకు చెందిన కోల అంజి కూతురు అక్షయ ఎంపీసీ విభాగంలో1000/992 మార్కులు సాధించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో అమరచింతకు చెందిన కాజా హుస్సేన్ కూతురు నూజహత్ పాలమూరు రిషి కాలేజ్ బైపిసి విభాగంలో 440/433 మార్కులు సాధించింది. ఇదే గ్రామానికి చెందిన మహిపాల్ కూతురు సువర్ణ రాణి హైదరాబాద్ వశిష్ట కాలేజ్ బైపీసీ విభాగంలో 440/433 మార్కుల సాధించి టాపర్లుగా నిలిచారు. ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థినిలకు కళాశాల అధ్యాపక బృందం పట్టణ విద్యాభిమానులు ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## చెట్లు నాటండి.. పర్యావరణాన్ని రక్షించండి




రేపల్లె ( జనం రిపోర్టర్ ) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకులు ఏడుకొండలు అన్నారు. పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చెట్లు నాటండి పర్యావరణాన్ని రక్షించండి అంటూ నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు చెట్లు నాటక పోతే రానున్న తరాలు పర్యావరణంతో పెను సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వాయు కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, మౌలిక వనరుల తగ్గుదల వంటి సమస్యలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఒక చెట్టును విధిగా నాటాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఒక పెద్ద చెట్టు సంవత్సరం పాటు 100 కి.లీ.ల వాయు కాలుష్యాన్ని శుద్ధి చేస్తుందన్నారు. మట్టి క్షయాన్ని అడ్డుకుని, జీవవైవిధ్యానికి ఆశ్రయమవుతుంది తెలిపారు చెట్లు వర్షాలు పడే అవకాశాలను పెంచుతాయని, పక్షులకు, ప్రాణులకు ఆశ్రయమవుతాయని, భవిష్యత్ తరాల కోసం ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని సృష్టిస్తాయని వివరించారు. కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యతతో... సమస్యలు పరిష్కారం

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : కార్మికుల ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఏఐటీయూసీ నాయకులు గొట్టుముకల బాలాజీ తెలిపారు. పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరవధిక నిరాహారదీక్షలను ప్రారంభించారు. కార్మికుల సమస్యలు గుర్తించిన అధికారులు మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనలతో మంత్రి సోదరుడు శివప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు కార్మికులతో చర్చలు జరిపారు. సమస్యలు పరిష్కరించడానికి అధికారులు సానుకూలంగా వ్యవహరించడంతో దీక్షలను విరమించారు. ఈ మేరకు మంత్రి సోదరులు శివప్రసాద్ కు కమిషనర్ సాంబశివరావుకు యూనియన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా నాయకులు రమేష్ రాంజీ, పట్టణ అభివృద్ధి సంఘం నాయకులు సివి మోహన్ రావుకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఆత్మకూరు శ్రీవాణి హై స్కూల్ పూర్వ విద్యార్థి



ఆత్మకూరు /వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆత్మకూరు కు చెందిన మనోహర్ (శ్రీవాణి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి) సత్తా చాటాడు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో మనోహర్ 470/467 మార్కులు సాధించి టాపర్గా నిలిచారు. తమ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం ప్రకటించింది.

## సచివాలయం మరియు హెల్త్ సెంటర్ ను సందర్శించిన బీజేపీ మండల అధ్యక్షులు



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండలం కేంద్రలోని గంగనపల్లి గ్రామ సచివాలయం మరియు హెల్త్ క్లినిక్ ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి సదర్శించారు.. సచివాలయ సిబ్బంది



పనితీరుని, అర్హులయిన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు వస్తున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం సచివాలయం పక్కనే ఉన్న మట్టి కుండలు చేస్తున్న కమ్మరి నారాయణ స్వామి ని కలిశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన విశ్వకర్మ యోజన పథకం గురించి వారికి తెలియజేసి చేతి వృత్తుల వారికి భారతీయ జనతా పార్టీ ఎల్లపుడు తోడుగా ఉంటుందని తెలియజేసారుఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు దామోదర్, అయ్యప్ప, వెంకటస్వామి ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల పునః ప్రారంభానికి ముందు విద్యార్థులకు కిడ్స్ పంపిణీ

రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర స్టాక్ పాయింట్ ను సీఎంఓ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సందర్శించారు.. రెండు రోజుల్లో నోట్ బుక్స్ వస్తాయని వాటిని రిసీవ్ చేసుకోవడానికి మీరందరూ సంసిద్ధంగా ఉండాలని, పాఠశాలల పునః ప్రారంభం నాటికి ప్రతి విద్యార్థికి కిట్స్ అంద చేయవలసిందిగా ఆదేశించి ఉన్నారు దీనికి సంబంధించి సిఆర్పి లకు మరియు ఎంఈఓ లకు తగు సూచనలను ఇచ్చి ఉన్నారు. ఎంఈఓ శేషు గోపాలం మరియు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు

## గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే పిల్లలను చేర్చాలి.... మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్ కుమార్....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: ఏప్రిల్ 22.ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన పాఠశాలల్లో మాత్రమే పిల్లలను చేర్చాలని, పెద్దపల్లి మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి మండలం లోని లిటిల్ క్రియేషన్స్, బచ్ పన్ , లక్ష పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరంలోకి ఎటువంటి ఓపెనింగ్ అనుమతులు లేవని, తల్లిదండ్రులు విద్యార్థులను ఆ పాఠశాలలో చేర్పించవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.ఒకవేళ ప్రైవేటు పాఠశాలలో చేర్పించాలి అనుకుంటే ప్రభుత్వ ఆమోదం పొందిన పాఠశాలలో మాత్రమే చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి గుర్తింపు ఉంది లేనిది తెలుసుకొని గుర్తింపు ఉన్న పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్చాలని మండల విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రైతుకు గౌరవం పెరిగింది... రుణమాఫీ, 5వందల బోనస్ తో రైతు కుటుంబాల్లో ఆనందం.... - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 22. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని, సమాజంలో రైతులకు కూడా గౌరవం పెరిగిందని రామగుండం ఎమ్మెల్య రాజ్ ఠాకూర్ అన్నారు. పెద్దంపేట పోచమ్మ గుడి పక్కన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు కు పగడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ప్రస్తుతం నాలుగో సారి కటింగ్లు లేకుండా కొనుగోలు జరుగుతున్నట్టు చెప్పారు. వడ్ల సెంటర్లలో ఇలాంటి అవినీతి వ్యవహారాలు జరగకుండా ఎప్పటికప్పుడు తాను డేగ కళ్ళతో పర్యవేక్షణ చేస్తానని, గతంలో బీఆర్ఎస్ పాలనలో కటింగ్ ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని, సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తోందని చెప్పారు.ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని, గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క రామగుండం నియోజకవర్గంలోనే అత్యధికంగా బోనస్ ను రైతులు పొందారని అన్నారు. నియోజకవర్గంలో పెద్దపెట్ రైతులు ఎక్కువగా ప్రయోజనం పొందారని, త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, అంతర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు ,తదితరులు ఉన్నారు.

# ప్రపంచ ధరిత్రీ దినోత్సవం ఏప్రిల్ 22 2025 ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరావు కర్ణ




హసన్ పర్తి మండలం ఏప్రిల్ 22 ( జనం రిపోర్టర్ ): ఈరోజు ప్రపంచ దరిత్రి దినోత్సవం ఏప్రిల్ 22 2025ను పురస్కరించుకుని 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలో ధరిత్రీ దినోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారావు కర్ణ మాట్లాడుతూ ఎన్ని జన్మలెత్తినా నేలతల్లి రుణం తీర్చుకోలేము ఒక్క మొక్కను నాటి పుడమి తల్లి ఆయుష్షును పెంచుదాం అని అని చెబుతూ ఈ సంవత్సరము ధరిత్రీ దినోత్సవం 2025 తిమ్ అవర్ పవర్ ప్లానెట్ మన శక్తి మన గ్రహం అనే అంశం మీద 2030 నాటికి మనము పరిశుభ్రమైన విద్యుత్తును మూడు రెట్లు పెంచేలాగా పునరుత్పాదక శక్తి చుట్టూ అందరూ ఐక్యంగా ఉండాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చినది భూమిపై విచ్చలవిడిగా వినియోగిస్తున్న ప్లాస్టిక్ పదార్థములు మరియు అడవుల నరికివేత వలన వాతావరణంలో క్లోరోఫ్లోరో కార్బన్లు పెరిగి గ్లోబల్ వార్మింగ్ ఏర్పడి విపరీతమైన భూతాపం పెరిగి మానవ జీవనంతో పాటు పశుపక్షాదులు ఇతర ప్రాణులు ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్న సందర్భంగా 1970 వ సంవత్సరం నుండి ఐక్యరాజ్యసమితి వాళ్లు ప్రతి సంవత్సరము ఏప్రిల్ 22వ తేదీని ధరిత్రి దినోత్సవం గా నిర్వహించాలని నిర్ణయించడం 195 దేశాలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం జరుగుతున్నది ప్రస్తుతము అడవులు అంతరించిపోవడం ప్రజలు విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగించడం గ్లోబల్ వార్మింగ్ పెరిగి వాతావరణ అసమతౌల్యం ఏర్పడి అనేక ఆరోగ్య సమస్యలు డిహైడ్రేషన్ రోగములు విష జ్వరాలు చర్మ క్యాన్సర్లతో తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరుగుతున్నది అంతేకాకుండా ఈ భూతాపం పెరిగి గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ వలన ఓజోన్ కొరకు రంధ్రం ఏర్పడి సూర్యుడు నుండి వచ్చే అతినీలలోహిత కిరణములు భూమిపై ప్రసరించి అనేక జీవరాశులకు ప్రమాదం ఏర్పడుతున్నది కాలచక్రం మారి అకాలవర్షములు తుఫానులు భూకంపములు ఏర్పడుతున్నాయి దీనివలన ప్రపంచ దేశాలు ఆర్థికంగా నష్టపోయి పంటలు పండక ఆహార కొరత ఏర్పడే ప్రమాదమున్నది కావున మనందరం సమిష్టిగా మనం నివసిస్తున్న ఈ భూమిని కాపాడుకోవడానికి ఈ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ తీసుకోవాలని పిలుపునిచ్చినారు. మన పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఎన్జిసి ఆధ్వర్యంలో గత 26 సంవత్సరములుగా పర్యావరణ పరిరక్షణకు గ్లోబల్ వార్మింగ్ తగ్గించడానికి చెట్లను నాటి వాటిని సంరక్షించడం ప్రజలకు కల్పించడానికి కరపత్రములు ర్యాలీల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతున్నది .ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మాస్కులు ధరించి ప్లాస్టిక్ భూతము నిర్మూలించుటకు ప్లాస్టిక్ సీసాలతో హారము మెడలో ధరించి బ్యానర్ల ద్వారా ప్రదర్శన నిర్వహించడం జరిగినది. అంతేకాకుండా మనకు మూలాధారమైన భూమాతను కాపాడడానికి పరిశుభ్రంగా ఉంచడానికి పశువులు పక్షులు, జంతువులు మనం ఆరోగ్యకరమైన జీవితం కోసం చెట్లను నాటుదామని ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ వెంకట్, పి వెంకటేశ్వర్లు, ఈ ప్రవీణ్, అచ్యుత్ రెడ్డి,వై అరుణ, సిహెచ్ సంధ్య,సుచిత్ర, సరిత, సబిహా,ప్రవళిక,మౌనిక,జి సంధ్య,లావణ్య,సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.



జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం -23 -ఏప్రిల్-2025

## పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఫస్ట్ ఇయర్ 3827 మంది విద్యార్థులకు గాను 2390 విద్యార్థులు 62.45% శాతం ఉత్తీర్ణత.....

రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 22. పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఫస్ట్ ఇయర్ 3827 మంది విద్యార్థులకు గాను 2390 విద్యార్థులు 62.45% శాతంతో ఉత్తీర్ణత అవ్వడం జరిగింది. సెకండ్ ఇయర్ సంవత్సరం విద్యార్థులు 3797 విద్యార్థులకు గాను 2659 విద్యార్థులు 70.03 ఉత్తీర్ణతా శాతంతో పాస్ అవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో సెకండ్ ఇయర్ లో 11వ. స్థానాన్ని పొందడం జరిగింది ఫస్ట్ ఇయర్లో 12 వ స్థానాన్ని పొందడం జరిగింది, పోయిన సంవత్సరంతో పోలిస్తే ఉత్తీర్ణత శాతంతో మన జిల్లా చాలా మెరుగైన ఫలితాలు రావడం జరిగింది. ఇందులో ప్రభుత్వ కళాశాల ఫస్ట్ ఇయర్లో మంతిని బాలికల కళాశాల 470 మార్కులకు 465 మార్కులతో ఎంపీసీ గ్రూప్లో శ్రీజ ప్రథమ స్థానంలో నిలిచారు. సెకండ్ ఇయర్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్ విద్యార్థి నవీన్ కుమార్ 980 మార్కులతో మొదటి స్థానాన్ని ఎంపీసీ గ్రూప్లో పొందడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల గోదావరిఖని కళాశాలలో కే స్ఫూర్తి, 978 మార్కులతో ఎచ్ ఇ సి లో ప్రథమ స్థానం పొందడం జరిగింది.

## నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి.....
## ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి...
### ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 22.యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని బేగంపేట, నవాబ్ పేట, కల్వచర్ల గ్రామాలలో ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన



ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో భార్యాభర్తల అరెస్టులి




రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : .చీటీ పాటలు వేసి బాధితులకు డబ్బులు ఎగ కొట్టిన కేసులో ముద్దాయిలైన భార్యాభర్తలను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం రేపల్లె పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ రేపల్లె పట్టణంలోని మూడో వార్డుకు చెందిన ఉల్లంగుంట రమణ, ఉల్లంగుంట రత్తయ్య చీటీ పాటల పేరుతో కోటి 70 లక్షల రూపాయలు బాధితులకు ఇవ్వకుండా ఎగగొట్టారని తెలిపారు. వీసం మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ లైసెన్సు లేకుండా చీటీ పాటలు వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ప్రజలు లైసెన్స్ లేని చీటీ పాట దారుల వద్ద చీటీలు వేసి నష్టపోవద్దని హెచ్చరించారు అనాథరైజేడ్ సిటీ పాటలదారులు మొదట ప్రజలను నమ్మించేందుకు చేతులు సక్రమంగా చెల్లించి అధిక మొత్తంలో చీటీలు వేసిన తర్వాత ప్రజలను నష్టం చేయటం అలవాటుగా మారిందని తెలియజేశారు ఈ సమావేశం లో పట్టణ ఎస్సై రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు...

## పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులకు
## భూ భారతి తో పరిష్కారం.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.....

రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 22. నూతన ఆర్వోఆర్ చట్టం



భూ భారతి తో పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని, పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నీటి కొరత లేకుండా, సమృద్ధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : కలెక్టర్ కార్యాలయం ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లాకలెక్టరేటులోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. మంగళవారం ఈ సమావేశాని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య లు పాల్గొని వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజా అవసరాలకు తగ్గట్టుగా నీటి సరఫరా చేపట్టాలన్నారు. నీటి కొరతను అధిగమించేందుకు గాను ప్రభుత్వం అధిక నిధులను కేటాయించడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు. నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా అవసరమైన బోర్ల మరమ్మత్తు



పనులను చేపట్టాలని ఆయన తెలిపారు.మిషన్ భగీరథ ద్వారా అందించే ఓహెచ్ఆర్ నీటి ట్యాంకులను శుభ్రం చేస్తూ నాణ్యమైన నీటిని సరఫరా చేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు కష్టపడి ప్రత్యేక కార్యచరణతో పనిచేసి ప్రజలకు సేవలందించాలని ఆయన తెలిపారు.ట్రాన్స్ ఫార్మర్ ల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న రైతులను ఇబ్బందికి గురిచేయకుండా త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను స్పీకర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి పేదవారికి గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలు వర్తించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వచ్చిన జాబితాను పరిగణనలో తీసుకొని ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారుల దృష్టికి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేపట్టాలని స్పీకర్ అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ యువ వికాస్ పథకం కింద యువతకు ఉపాధి కలిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పీకర్ సూచించారు.సన్న బియ్యం ను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలని స్పీకర్ తెలిపారు. సన్న బియ్యం కొనుగోలుకు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం నూతన చౌకధర దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అకాల వర్షాల వల్ల పంట నష్ట జరిగిన రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలని స్పీకర్ తెలిపారు. పంటలు వేసే సమయం ఆసన్నమైనందున రైతులకు ఎరువులు, విత్తనాలు గోదాముల్లో అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఇప్పటికే మంజూరైన రహదారుల నిర్మాణాల పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పీకర్ సూచించారు.సమీక్ష సమావేశంలో సంక్షేమ వసతి గృహాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలు, పెయింటింగ్ వేసిన దృశ్యాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా డిఎస్సిడబ్ల్యూఓ మల్లేశం వివరించారు. తదనంతరం సంక్షేమ వసతి గృహాలకు స్పీకర్ చేతుల మీదుగా వంట సామాగ్రిని అందజేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాలని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన
### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 22.మంగళవారం మున్సిపాల్, చౌరస్తా లో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాలన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వారు మాట్లాడుతూ, చలివేంద్రం అనేది ప్రజల దాహాన్ని తీర్చేందుకు కొత్త కుండలో మంచి నీటిని నింపడం వల్ల నీరు చల్లగా ఉంటుందని, ప్రజలకు ఎక్కువ దాహం వేసవి కాలంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ముఖ్యంగా పేదవారికి చలివేంద్ర కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్స్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవగాహన కార్యక్రమం.








పొన్నూరు ఏప్రిల్ 22. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని పుష్ప హోటల్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం సమీకృత గ్రామీణ గిరిజన అభివృద్ధి సేవా సంస్థ (ఆర్టీడ్స్) ఆర్బిఐ ఆధ్వర్యంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆర్టీడ్స్ సెక్రెటరీ వై .సాంబశివరావు అధ్యక్షత వహించారు. తెనాలి బి వో ఐ రిటైర్డ్ మేనేజర్ ఆర్ఎస్ శంకర్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత రిజర్వ్ బ్యాంకు ఖచ్చితమైన నిబంధనలతో పాటు నమ్మకమైన డిపాజిట్లు అందిస్తుందని తెలిపారు. డిఆర్డిఏ ఏపీఎం జోజి బాబు మాట్లాడుతూ ప్రధానంగా గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఆర్బిఐ సూచనలను సదస్సులో వివరించారు. బ్యాంకు లోన్స్, డిపాజిట్, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ తదితర వివరాలను సదస్సులో అవగాహన కల్పించారు. జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన ,సురక్ష బీమా పథకాలు తదితర ప్రభుత్వ రంగ పథకాలను పొందేందుకు సంబంధిత అధికారుల సూచనలు పాటించాలని అవగాహన కల్పించారు.రిసోర్స్ పర్సన్ యశ్వంత్ శ్రీనివాసరావు ,మహిళలు, రైతులు,ఆర్టీడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల అక్రమ రవాణా నిర్మూలనలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలకం




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : బాలల అక్రమ రవాణా నిర్మూలనలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలకమని హనుమకొండ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ అన్నమనేని అనిల్ చంద్రావు మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న అన్నారు. జిల్లాలోని హసన్ పర్తి పట్టణంలో జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రాంగణంలోని సమావేశ హాల్ నందు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన బాలల అక్రమ రవాణా నిరుమూలనలో ఆటో డ్రైవర్ల పాత్ర అనే అంశం పైన జిల్లా స్థాయి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది ఈ యొక్క సదస్సునకు ముఖ్య అతిథులుగా అనిల్ చంద్రావు మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఆటో డ్రైవర్లు పబ్లిక్ ప్రాంతంలో ఒక నిఘా వ్యవస్థ లాగా పని చేయాలని ఎవరైనా పిల్లల్ని గాని మహిళలని అక్రమంగా రవాణా చేస్తున్నట్లయితే ఆ సమాచారాన్ని తప్పనిసరిగా పోలీసు100 చైల్డ్ లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు గతంలో ఆటో డ్రైవర్ లు ఇచ్చిన సమాచారం ఆధారంగా అనాధ పిల్లలను మరి ముఖ్యంగా లైంగిక దాడుల గురైన బాలలను సంరక్షించడం జరిగిందని తప్పిపోయిన పిల్లల్ని కూడా ఆటో డ్రైవర్ల సహకారం సమాచారంతో తిరిగి వారి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన వరంగల్ పోలీస్ కమిషనరేట్ మానవ అక్రమ రవాణా వ్యతిరేక విభాగం ఇన్స్పెక్టర్ పి.వెంకన్న మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ ను చైల్డ్ ఫ్రెండ్లీ మరియు మహిళల పైన హింసలేని విధానంగా తయారు చేయడంలో పోలీసులు ముఖ్య భూమిక పోషిస్తున్నారని కావున ప్రభుత్వము మరియు ఎన్జీవోలు సంస్థల తో కలిసి అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారుఎవరైనా ఆటో డ్రైవర్లు అసాంఘిక కార్యక్రమాల పట్ల మరియు బాలల పైన వేధింపుల సమాచారాన్ని మాకు ఇచ్చినట్టయితే వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచి బాధితుల రక్షించుటకు పూర్తి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బాలల పరిరక్షణ విభాగము అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్,ఎఫ్ ఎమ్ ఎమ్ సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్ చైల్డ్ లైన్ 1098 కోఆర్డినేటర్ సింగారపు భాస్కర్ ,సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ,ఫైనాన్స్ మేనేజర్ ఏం అజయ్ కుమార్ అదేవిధంగా ఆటో యూనియన్ అసోసియేషన్ నాయకులు ప్రభాకర్,మధు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమాదేవి, పోలీస్ సిబ్బంది రామారావు ,శ్రీనివాస్, సఖి 181 సిబ్బంది అనూష, తదితరులతోపాటు సుమారు 80 మంది ఆటో డ్రైవర్లు యూనియన్ నాయకులు హాజరు కావడం జరిగింది.

## ఇంటర్ ఫలితాల్లో
## ఆత్మకూరు కొత్తకోట జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ
















ఆత్మకూరు /కొత్తకోట/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 22 ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఆత్మకూర్ జూనియర్ కళాశాల కొత్తకోట జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఆత్మకూర్ జూనియర్ కళాశాలకు చెందిన అనూష బైపిసి విభాగం ఇంగ్లీష్ మీడియం లో 1000/917, బైపీసీ విభాగంలో యమున 1000/746, శిరీష 1000/811, జే.అశ్విని సిఇసి 1000/878, డి. అశ్విని 1000/651 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో జగదీష్ఎంపీసీ విభాగంలో 406, బైపీసీ విభాగంలో తస్ నీమ్ 353, గాయత్రి 397 పల్లవి 471 మమత 385 మార్కులు సాధించి టాపర్లు గా నిలిచారు. కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాణించారు. ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో రుక్మిణి 1000/931, హసీనా బేగం బైపిసి విభాగంలో 1000/871, మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో శ్రీశాంత్ 500/452, అక్షయ 500/423 మార్కులు సాధించి సత్తా చాటారు. ప్రభుత్వ కళాశాలలో చదివి అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆత్మకూరు ప్రిన్సిపాల్ భాగ్య వర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులు టీ. జే. విశ్వేశ్వర్, కొత్తకోట జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నరేంద్ర కుమార్ కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

# మంత్రి కొండా సురేఖ ని కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 22. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రసిద్ధి గాంచిన ఓదెల మల్లిఖార్జున స్వామి వారి దేవాలయ అభివృద్ధి గురించి, ఆలయంలో నిత్యం పూజలు నిర్వహించే ఒగ్గు



పూజారుల సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధి పనుల గురించి మంగళవారం డా. బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని వారి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

## పోలీస్ వాహనాలకు సంబంధించిన పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు మరియు విడి భాగాల బహిరంగ వేలంపాట జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 22 (జనం రిపోర్టర్)జిల్లా ప్రజలకు మరియు ఆసక్తిగల వ్యాపారులకు తెలియజేయునది ఏమనగా, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, పోలీస్ వాహనాలకు వాడబడినటువంటి పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు మరియు వివిధ రకాల వాహనముల విడి భాగాలను బహిరంగ వేలం వేయాలని నిర్ణయించడమైనది.ఈ వేలంపాట తేదీ 26.04.2025 (శనివారం) నాడు ఉదయం 10:00 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణ నందు నిర్వహించబడుతుంది.కావున, ఈ వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తిగల పౌరులు/వ్యాపారులు నిర్ణీత తేదీ మరియు సమయానికి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో హాజరై, వేలంపాటలో పాల్గొనవచ్చునని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. ఇట్టి విషయం పైన ఏదైనా సమాచారం కొరకు ఆర్ఐ అంజాత్ పాషా గారిని సెల్ నెంబర్ 8712670028 సంప్రదించవచ్చు అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

## రామగుండం
## నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించే
### రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూల షెడ్యూల్....




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 22. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం నుండి రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన వారిని ఎంపిక చేయడానికి ఇంటర్వ్యూ లు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 23 ఉ.10.00 గం :స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఎన్ టి పి సి శాఖ, రామగుండం శాఖ , ఏప్రిల్ 24 ఉ.10.00 గం : స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ , ఫెర్టిలైజర్ సిటీ (మునిసిపల్ ఆఫీస్ కాంప్లెక్స్) శాఖ , జల్లారం శాఖ, జ్యోతి నగర్ శాఖఏప్రిల్ 25, ఉ.10.00 గం : స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ . ఎస్ సి సి ఎల్ శాఖ , విట్ఠల్ నగర్ శాఖ , లక్ష్మీ నగర్ శాఖ, గోదావరిఖని ( శివాజీ నగర్ ) శాఖ ,ఏప్రిల్ 28 ఉ. 10.00 గం : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ , గోదావరిఖని శాఖ,మేడిపల్లి లింగాపురం శాఖ, 8 ఇంక్ లైన్ కాలనీ శాఖ, ఏప్రిల్ 29 ఉ. 10.00 గం : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ,మార్కండేయ కాలనీ శాఖ, రమేష్ నగర్ శాఖ.ఏప్రిల్ 30 ఉ. 10.00 గంతెలంగాణ గ్రామీణ బ్యాంక్ , గోదావరిఖని శాఖ, మేడిపల్లి చౌరస్తా శాఖబ్యాంక్ ఆఫ్ ఇండియా జ్యోతి నగర్ శాఖహెచ్ డి ఎఫ్ సి , రామగుండం శాఖఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ , గోదావరిఖని శాఖ ఇండియన్ బ్యాంక్, ఐ సి ఐ సి సి బ్యాంక్, కె డి సి సి , యాక్సిస్ బ్యాంక్ తో పాటుమిగిలిన అన్ని ఇతర బ్యాంకు శాఖలు.అభ్యర్థులు తమ ఒరిజినల్ డాక్యుమెంట్లు ఆధార్ ,పాన్ , రేషన్ కార్డు,ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రాలు వెంట తీసుకొని వచ్చి హాజరు కావాలి.

## ఏప్రిల్ 28న జివిఎంసి మేయర్ పదవికి ఎన్నిక.
## నోటిఫికేషన్ ను జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ .

**- విశాఖ జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ ఎమ్ ఎన్. హరేందిర ప్రసాద్.**

విశాఖపట్నం , ఏప్రిల్ 22: ( జనం రిపోర్టర్ ) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికను 2025 ఏప్రిల్ 28వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలను జారీ చేశారని విశాఖ జిల్లా కలెక్టర్ , జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్. హరేందిర ప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సదరు నోటిఫికేషన్ ప్రకారం 24.04.2025 తేదీ లోపల మేయర్ ఎన్నికల షెడ్యూల్ ను ఫారమ్-%××% ప్రకారం మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు ఎన్నికైన సభ్యులకు మరియు ఎక్స్-ఆఫీషియో సభ్యులకు మేయర్ ఎన్నికల నిమిత్తం ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటీసు ఇవ్వడం జరుగునని , మేయర్ ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశం తేదీ: 28.04.2025, ఉదయం 11:00 గంటలకు నిర్వహించడం జరుగునని కలెక్టర్ తెలిపారు. పౌర సంబంధాల అధికారి, జివిఎంసి

# పారిశుద్ధ్య కార్మికులకు అండగా నేను ఉన్న...

పారిశుద్ధ్య కార్మికులకు ఇల్లు లేని ప్రతి కార్మికునికి ఇల్లు కట్టించే బాధ్యత మీ కుటుంబ సభ్యుడిగా నాది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 22. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ మంగళవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో... ఎన్టిపీసీ టి టి ఎస్ కాకతీయ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వారి సంక్షేమం



కోసం ప్రభుత్వం, తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్మికుల అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, సదరు కార్మికుల సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.కార్మికులకు నూతన దుస్తులు అందిస్తూ, వారి ఆరోగ్యం, రక్షణ, భద్రత పట్ల మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిష్టాత్మకంగా పని చేస్తోందని అన్నారు. కార్మికులకు మరిన్ని సౌకర్యాలు, భద్రతా పరికరాల కల్పనపై త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన పోషణ పక్వాడ కార్యక్రమం



నార్వల ( జనం రిపోర్టర్ ) : : మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు చివరిరోజు పోషణ పక్వాడ కార్యక్రమంను మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సునాలని నిర్వహించారు. గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు వెయ్యి రోజులు కీలకమైన రోజులు కాబట్టి మంచి పౌష్టికాహారము తీసుకోవాలని, గర్భవతి ఆకుకూరలు, కూరగాయలు మాంసం, గుడ్లు, అన్ని రకాల పండ్లు తీసుకోవాలని సూపర్వైజర్ తెలిపారు. ఒక స్త్రీ మామూలుగా తీసుకుంటున్న ఆహారం కన్నా బాలింత అదనంగా ఆహారం తీసుకోవాలని, బిడ్డ పోషణపై శ్రద్ధ, బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని, తేనే, గ్లూకోజు, నీళ్లు, గ్రైప్ వాటర్ లాంటివి ఇవ్వకూడదని తెలిపారు. తల్లిపాలలో 90% నీరు ఉంటుంది కనుక వారికి నీటితో అవసరం లేదని, బిడ్డకు ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారం అవసరం కనుక ద్రవ పదార్థాలు మరియు అన్ని రకాల రుచులు కలిగే వైవిధ్యమైన ఆహారం వారికి అందిస్తూ తల్లిపాలు కొనసాగించాలని పేర్కొన్నారు. పోషణ పక్వాడా కార్యక్రమం అంగన్వాడీ కేంద్రాలలో ఈనెల 8వ తారీఖున ప్రారంభమై 22వ తేదీ వరకు నిర్వహించామని సూపర్వైజర్ తెలిపారు. చివరి రోజు పోషణ పక్వాడ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, డి. శ్రీదేవి, డి. భారతి, నాగమణి, రామాంజనమ్మ, లలితమ్మ, వెంకటలక్ష్మి, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# : పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక.....

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....
### ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి...
### కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి....




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: ఏప్రిల్ 22.పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను, అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్




డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఈఈ హౌసింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అండగా నేను ఉన్న...

పారిశుద్ధ్య కార్మికులకు ఇల్లు లేని ప్రతి కార్మికునికి ఇల్లు కట్టించే బాధ్యత మీ కుటుంబ సభ్యుడిగా నాది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 22. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ మంగళవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో... ఎన్టిపీసీ టి టి ఎస్ కాకతీయ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం, తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్మికుల అవసరాలను తీర్చేందుకు



తగిన చర్యలు తీసుకుంటామని, సదరు కార్మికుల సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.కార్మికులకు నూతన దుస్తులు అందిస్తూ, వారి ఆరోగ్యం, రక్షణ, భద్రత పట్ల మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిష్టాత్మకంగా పని చేస్తోందని అన్నారు. కార్మికులకు మరిన్ని సౌకర్యాలు, భద్రతా పరికరాల కల్పనపై త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పందించు - సహాయం అందించు



నార్పల : ( జనం రిపోర్టర్ ) : ఆర్ డి టి సంస్థ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ జయంతి ఉత్సవాలలో భాగంగా స్పందించు - సహాయం అందించు అను కార్యక్రమంద్వారా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు మట్టి హుండీలను ఏర్పాటు చేసారు. ఈ హుండీల ద్వారా వచ్చిన మొత్తం 9800 /- రూపాయలను కళాశాల ప్రిన్సిపాల్ బాలప్ప ఆర్డిటి సీఈఓ కమిటీ ఆర్గనైజర్ గోవిందప్ప కు అందజేశారు. ఆర్డిటి సంస్థకు స్పందించు సహాయం అందించు అనే కార్యక్రమం ద్వారా ఆర్థిక సాయం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ కు మరియు అధ్యాపక బృందానికి సీఈఓ కమిటీ ఆర్గనైజర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బాలప్ప, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి

### జాగ్రత్తలు తీసుకోండి..రోజు ఎంత గిట్టుబాటు అవుతుంది..

### : ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ, ఏప్రిల్ 22: ( జనం రిపోర్టర్ ) : నియోజకవర్గంలోని పలు మండలాల కార్యక్రమాల పర్యటనలో భాగంగా మంగళవారం నాడు మార్గమధ్యలో అంబారుపేట వద్ద తాటి ముంజల వ్యాపారి కిరణ్ తో ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కొంచెం సమయం మాట్లాడారు. అదే విధంగా ఈ వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ ఎండలు ఎక్కువగా ఉంటున్నాయి కాబట్టి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ. ఎక్కువగా శీతల పానీయాలు కాకుండా మజ్జిగ,ఎలక్ట్రోల్ వాటర్ ఎక్కువ మోతాదులో నీటిని తీసుకుంటూ, కాలానుగుణంగా పండ్లను (ఫ్రూట్స్)ను తీసుకోవాలని తెలియజేస్తూ, రోడ్డు ప్రక్కగా ఉంటున్న తాటి ముంజల వ్యాపారి కిరణ్ ను నిత్యం పర్యవేక్షణలో ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవలసినదిగా సూచన చేశారు.

## రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలలోని

### విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా

### పటిష్ట చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది.

### : ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ, ఏప్రిల్ 22 : ( జనం రిపోర్టర్ ) : లింగాలపాడు గ్రామం నందు 4 లక్షల 25 వేల రూపాయల అంచనాతో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అభివృద్ధిపరచిన క్రీడా మైదానాలను విద్యార్థిని విద్యార్థులు స్కూల్ యాజమాన్యం మరియు కూటమి నేతలతో కలసి ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం, క్రీడలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని తంగిరాల సౌమ్య తెలియపరిచారు. డాక్టర్ సర్వేపల్లి విద్యా కిట్లను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోపల పాఠశాలలకు అందుతాయని తెలిపారు.విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న 6,7,8,9 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు హెూలిస్టిక్ కార్డులను స్కూల్ యాజమాన్యంతో కలిసి పంపిణీ చేశారు.



తరగతి వారీగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానం పొందిన విద్యార్థి విద్యార్థులను తంగిరాల సౌమ్య అభినందించినారు.పాఠశాల ఇతర అవసరాలు అభివృద్ధికి తన కృషి చేస్తానని గ్రామస్తులకు తెలిపారు.

## పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఫస్ట్ ఇయర్ 3827 మంది విద్యార్థులకు గాను 2390 విద్యార్థులు 62.45% శాతం ఉత్తీర్ణత.....





K SREEJA
MPC – I
2534103620
465/470



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 22. పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఫస్ట్ ఇయర్ 3827 మంది విద్యార్థులకు గాను, 2390 విద్యార్థులు 62.45% శాతంతో ఉత్తీర్ణులు అవ్వడం జరిగింది సెకండ్ ఇయర్ లో మొత్తం విద్యార్థులు 3797 విద్యార్థులకు గాను 2659 విద్యార్థులు 70.03 ఉత్తీర్ణతా శాతంతో పాస్ అవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో సెకండ్ ఇయర్ లో 11వ స్థానాన్ని మరియు ఫస్ట్ ఇయర్లో 12 వ స్థానాన్ని పొందడం జరిగింది పోయిన సంవత్సరంతో పోలిస్తే మంచి ఉత్తీర్ణత శాతంతో మన జిల్లా చాలా మెరుగైన ఫలితాలు రావడం జరిగింది, ఇందులో ప్రభుత్వ కళాశాల ఫస్ట్ ఇయర్లో మంతిని బాలికల కళాశాల లో 470 మార్కులకు 465 మార్కులతో ఎంపీసీ గ్రూప్లో శ్రీజ ప్రథమ స్థానంలో నిలిచారు. సెకండ్ ఇయర్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్ విద్యార్థి నవీన్ కుమార్ 980 మార్కులతో ఎంపీసీ గ్రూప్లో మొదటి స్థానాన్ని పొందడం జరిగింది, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల గోదావరిఖని కళాశాలలో కే స్ఫూర్తి 978 మార్కులతో లో ప్రథమ స్థానం పొందడం జరిగింది.

## తాగునీటి సమస్య తీర్చండి రోడ్డుపైకి వచ్చిన మహిళలు



గుడిబండ ( జనం రిపోర్టర్ ) : జమ్మల బండ లో పాత బీసీ కాలనీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో అమలాపురం మడకశిర రహదారిపై ఖాళీ బిందెలతో నిరాశన వ్యక్తం చేశారుకొల్లాపురం దేవస్థానం ఆవరణంలో దాదాపు 80 నుంచి నూరు కుటుంబాలు ఉన్నాయి రైతు బోర్లు నుంచి తీసుకొచ్చి దాహం తీర్చుకునేవారు ఇప్పుడు అక్కడ రైతు బోరు చెడిపోవడం వలన ఆ కుటుంబాలకు నీరు అందలేని పరిస్థితి ఏర్పడింది కావున మంగళవారం ఉదయం 7 మడకశిర అమరాపురం మెయిన్ రోడ్డు నందు మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు.కావాలి కావాలి నీళ్లు,కావాలిఅనిమహిళలు, కామక్షమ్మ, లలితమ్మ,జయమ్మ,శివలింగమ్మ,పుట్టమ్మ,రమిజా, పాత లింగప్ప తదితరులు పాల్గొన్నారు

## విజయవంతం గా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్న వైద్య బృందానికి అభినందనలు వెల్లువ.... - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





రామగుండం: ఏప్రిల్ 22. ( జనం రిపోర్టర్ ) : పలు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ, మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన 92 సంవత్సరాల వయస్సు గల గొట్టేముక్కల వీర రెడ్డి ఎడమ వైపు తుంటి ఎముక ఫ్రాక్చర్ తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏప్రిల్ 12న. అడ్మిట్ అయ్యారని, ఎక్కువ వయస్సు, రెండు కిడ్నీ లు సరిగా పని చేయకపోవడం, గుండె పని తీరు సామర్థ్యము సగం మాత్రమే ఉండటం, కిడ్నీల పనితీరు తక్కువగా ఉండటంతో ఇతని ఇద్దరు కొడుకుల సమ్మతితో క్లినికల్ కార్డిలోజిస్ట్ తో 2 డి ఎకో పరీక్షలు, ఇతర రక్త పరీక్షలు నిర్వహించి డా కే. శ్రీనివాస్ రెడ్డి, డా. కృష్ణవేణి, డా. భవాని, డా. రామం, డా. కె. శ్రీధర్, సూపరింటెండెంట్ గారి పర్యవేక్షణలో ఏప్రిల్ 22న శస్త్ర చికిత్స ను విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు పేషెంట్ కండిషన్ నిలకడగా వుందని తెలిపారు.సుల్తానాబాద్ పట్టణంలోని దుర్గా నగర్ కు చెందిన 32 సంవత్సరాల వయసు గల ఆసియ తబస్సుము షైక్ తీవ్రమైన కడుపు నొప్పితో ప్రైవేట్ ఆసుపత్రిలో సంప్రదించగా, కడుపులో గర్భ సంచి పక్కన వున్నా ట్యూబ్ లో గర్భము ఏర్పడిందని చెప్పారు. తరువాత అది పగిలిపోయి తీవ్ర రక్త శ్రావముతో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సంప్రదించగా, డ్యూటీ లో వున్నా డా. ప్రియాంక, డా. రామం, డా. కె. శ్రీధర్, సూపరింటెండెంట్ సకాలంలో స్పందించి ఆ మహిళా కు అవసరం అయినా రక్త పరీక్షలు నిర్వహించి, పేషెంట్ కి కౌన్సెలింగ్ ఇచ్చి, రక్తాన్ని ఏర్పాటు చేసి ఏప్రిల్ 22 న క్రిటికల్ శస్త్ర చికిత్స నిర్వహించి మహిళా ప్రాణాలు కాపాడారని తెలిపారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో, ఎం సి హెచ్ లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని, కష్టతరమైన శస్త్ర చికిత్సలను సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నామని అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## యువకుడ్ని పరామర్శించిన

### వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్



గుడిబండ ( జనం రిపోర్టర్ ) : మండల పరిధిలోని బూదిపల్లి గ్రామం గతంలో గ్రామ వాలంటీర్లుగా పనిచేసిన నరేష్ బైక్ అదుపుతప్పిడ వలన చేయుతకి గాయం కావడంతో హిందూపురం అమర్నాథ్ రెడ్డి హాస్పిటల్ చికిత్స పొందుతున్న మంగళవారం ఆస్పత్రిలో జి బి శివకుమార్ నరేష్ ని పరామర్శించారు.డాక్టర్ తో మాట్లాడి త్వరగా నయం చేయు విధంగా చేయాలని డాక్టర్ ని కోరారు వారితోపాటు నాగరాజు రంగదామప్ప తిమ్మన్న ఉన్నారు

## గ్రామం అనంతసాగర్ లో చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం అనంతసాగర్ లో ఈరోజు మండల అధ్యక్షుడు బండి రజని కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ భారీ బహిరంగ మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం లోని చింతలపల్లి గ్రామ శివారులో ఈ నెల27 తారీఖున జరగబోయే బి ఆర్ఎస్ పార్టీ రజితోత్సవ భారీ బహిరంగ సభను అనంతసాగర్ గ్రామం నుండి మహిళలు, పార్టీ నాయకులు, యువత, భారీగా తరలివచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, మేక భగవాన్ రెడ్డి, బండ సాగర్ రెడ్డి, దొంతి సుధాకర్ రెడ్డి, బూరుగుపల్లి విజయ్ కుమార్, బండ రాజిరెడ్డి, అంబాల రమేష్, పసునూరి బిక్షపతి, గడ్డం విద్యాసాగర్, రామంచ వినోద్, రామంచ కిషన్, రామంచ సంపత్, పొన్నాల నరేష్, దూలం పవన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మోటుపల్లి పై త్వరలో క్రిమినల్ కేసులు...

### సొసైటీ సొమ్ము దోపిడీ చేసిన మోటుపల్లి...

### విచారణలో తేలిన మోటుపల్లి అవినీతి...



మొగల్తూరు ఏప్రిల్22 జనం రిపోర్టర్: మొగల్తూరు వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ మోటుపల్లి రామ భాస్కరరావు పై క్రిమినల్ కేసులకు ఉన్నత అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని సొసైటీ విచారణ అధికారిగా వచ్చిన జె వెంకటేశ్వరరావు తెలిపారు. వివరాల్లోకెళ్తే రామ భాస్కరరావు సొసైటీ చైర్మన్ గా దీర్ఘకాలం పనిచేశారు. ఆయన హయంలో వ్యవసాయ సహకార సొసైటీ నందు భారీగా నిధులు దుర్వినియోగం జరిగాయని, సంఘ మాజీ చైర్మన్ మోటుపల్లి రామ భాస్కరరావు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి రైతులకు అన్యాయం చేస్తున్నారని స్థానిక రైతుల నుండి ఫిర్యాదులు అందాయి . దీంతో సొసైటీ ఉన్నత అధికారులు సొసైటీ పై 51 ఎంక్వయిరీ వేశారు. ఈ నేపథ్యంలో పలుమార్లు అధికారులు ఎంక్వైరీ నిర్వహించి భారీగా అవినీతి జరిగినట్టు తేల్చారు. సుమారుగా 3 కోట్లు సహకార బ్యాంక్ టర్నోవర్ ఉండగా దానిలో మాజీ చైర్మన్ మోటుపల్లి రామ భాస్కరరావు తమ కుటుంబ సభ్యుల పేరిట అక్రమంగా నిషేధిత భూములను పెట్టి లోన్లు మంజూరు చేయించుకుని సుమారు కోటి 50 లక్షలు స్వాహా చేసినట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. ఆ కోటి 50 లక్షలు రీపేమెంట్ చేయకపోవడంతో అది సొసైటీకు ఓవర్ డ్యూ గా కనిపిస్తుందని తెలిపారు. అవే కాకుండా కొంతమంది రైతులకు లోన్లు మంజూరు చేసి ఆ లోన్ వడ్డీరేట్లు తగ్గించి సంఘ ఆదాయానికి నష్టం కలిగించారని, అంతేకాకుండా ధాన్యం కొనుగోలు హమాలీ కూలీలు చార్జీలు విషయంలో సుమారు 65 లక్షలు ఫోర్జరీ సంతకాలతో సిబ్బంది, మాజీ చైర్మన్ తీసుకున్నట్లు అధికారుల విచారణలో గుర్తించామన్నారు . ఆ సొమ్ము రికవరీ కు ఆదేశించామని, అదే మాదిరిగా సొసైటీ సొమ్మును దోచుకున్న నేపథ్యంలో రామ భాస్కరరావు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ సహకార బ్యాంక్ ఉన్నతా అధికారులకు సూచించామని విచారణ అధికారి తెలిపారు.

## కార్మికుల పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు అందజేత



చొప్పదండి, (జనం రిపోర్టర్) : మండలంలోని ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లల కు లయన్స్ క్లబ్ ద్వారా స్టీల్ ప్లేట్స్ గ్లాసెస్,వాటర్ బాటిల్స్ అందజేశారు.ఇటుక బట్టీలలో పనిచేయు చిన్న పిల్లలు పాఠశాలలకు దూరంగా ఉంటూ విద్యకు దూరంగా ఉంటున్నారని అలా కాకుండా మిగతా పిల్లల వలే విద్యాభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచనలకు అనుగుణంగా గుమ్మాపూర్ బాల కార్మికుల పాఠశాల యందు చదువుతున్న విద్యార్థులకు రత్నం స్కూల్ కరీంనగర్ కరస్పాండెంట్ లయన్ సంతోష్ కుమార్ వీటిని పిల్లలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ వారి ఉదార స్వభావాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వీరేశం సిఆర్పిలు వీరేశం సురేందర్,రమేష్ లు పాల్గొన్నారు.

## గాయపడ్డ ఉపాధి కూలీకి ఉద్యోగులు బాసట.

### రూ. లక్ష సేకరించి ఎమ్మెల్యేతో బాధితుడుకు అందజేత.



మొగల్తూరు, (జనం రిపోర్టర్) : ఇటీవల మొగల్తూరు పంచాయతీ నల్లంవారితోట జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మొగల్తూరు పంచాయతీ పరిధి నక్కావారిపాలెంకు చెందిన ఉపాధి కూలీ గుడాల వీర వెంకట సత్యనారాయణకు ప్రభుత్వ ఉద్యోగులు బాసటగా నిలిచారు. ఈనెల 16న మొగల్తూరు జాతీయ రహదారిపై వ్యాన్ డీకొన్న సంఘటనలో ముగ్గురు ఉపాధి కూలీలు మృతి చెందగా గుడాల వీర వెంకట సత్యనారాయణ గాయాలపాలై చికిత్స పొందుతున్నాడు. సత్యనారాయణ వైద్య అవసరాలు, కుటుంబ అవసరాలను గుర్తించిన ఎంజిఎస్ఆర్ఎజిఎస్, గ్రామ సచివాలయాలు, మండల పరిషత్, రెవెన్యూ ఉద్యోగులు రూ.95వేలు విరాళం ఇచ్చేందుకు సేకరించారు. ఈవిషయం తెలుసుకున్న నరసాపురం ఆర్డీవో రూ.5వేలు వ్యక్తిగతంగా విరాళం అందిం చారు. ఈ మొత్తాన్ని చికిత్స పొందుతున్న వీర వెంకట సత్యనారాయణను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మంగళవారం పరామర్శించి ఉద్యోగులు అందించిన రూ.1లక్ష నగదును అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం అభినం దనీయమన్నారు. ఆయన వెంట నరసాపురం ఆర్డీవో దాసిరాజు, తహసీల్దార్ రాజ్ కిషోర్, ఎంపీడీవో త్రిశూల పాణి, ఈవోఆర్డీ నవీన్ కిరణ్, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# చోద్యం చూస్తున్న ప్రభుత్వాలు,తల్లిదండ్రులు మద్యం మత్తులో యువత నిర్వీర్యమైపోతున్నారు

## చిన్న వయసులోనే గంజాయి త్రాగడం,అశ్లీల దృశ్యాలు చూడడం

## కుక్క కాటుకు చెప్పు దెబ్బలా మూలాలను గ్రహించి వాత పెట్టాల్సిందే.వడ్డేపల్లి మల్లేశం



కరీంనగర్, జనం రిపోర్టర్:భారతదేశంలోనే ప్రపంచంలోని అన్ని దేశాల కంటే యువత ఎక్కువగా ఉన్న విషయం విశ్వమంతా తెలుసు. ఈ యువతను కాపాడుకోవడం, వారిని ప్రజాస్వామిక విలువలను పరిరక్షించే క్రమములో పరిపాలనలో భాగస్వాములను చేయడం, దురలవాట్లకు దూరంగా ఉంచి నైతిక విలువలకు చేరువ చేయడం, సృజనాత్మక కార్యక్రమాలకు దగ్గరగా నూతన పరికల్పనలను కొనసాగించే విధంగా తీర్చిదిద్దడం నేటి ప్రభుత్వాల తల్లిదండ్రుల సమాజం యొక్క కర్తవ్యం. మొక్కై వంగనిది మ్రానై వంగునా అన్నట్లు బాల్యము నుండి కుటుంబం, విద్యాసంస్థలు, సమాజం ద్వారా వ్యక్తులు తీర్చిదిద్దబడాలి. "వ్యక్తుల ప్రైవేటు బ్రతుకు వారి వారి సొంత పబ్లిక్ లో నిలబడితే ఏమైనా అంటాం" అనేది ఒక సాధారణమైన హెచ్చరికగా మారిపోయింది. "కుటుంబ వ్యవహారంలో ఇతరులు జోక్యం చేసుకో కూడదు కానీ సమాజంలో భిన్న పరిస్థితులలో భిన్న వర్గాల మధ్యన జీవిస్తున్నప్పుడు మన కార్యకలాపాలు, నైతిక ప్రవర్తన, సృజనాత్మక కార్యకలాపాలు, నిర్ణయాలు సమాజానికి దోహదపడే విధంగా ఉండాలి. లేకుంటే సమాజం నుండి అనేక వైపుల నుండి కూడా ప్రశ్నా విమర్శ ఉదయిస్తుందనేది నగ్న సత్యం. బాల్యంలో అశ్రద్ధ చేస్తే దాని పరిణామాన్ని జీవితాంతం అనుభవించవలసి వస్తుంది అనేది అనేక సందర్భాలలో అనేకమంది అనుభవాల ద్వారా తెలుస్తున్న విషయం. బాధ్యతలు కర్తవ్యాలు అనే అంశాలు కనీస జ్ఞానము నేర్చిన తర్వాత పిల్లలకైనా తప్పదు అని తల్లిదండ్రులు చెప్పగలగాలి." ప్రేమతో, గారాబముతో, ఆత్మీయతతో, అనురాగంతో, పెద్దరికంతో, సంపద



ఉన్నదని సాకుతో, ఆడంబరముతో, ఆధిపత్య ధోరణితో ఎలాగైనా నిర్లక్ష్యం చేస్తే తాడే పామవుతుంది ఏ కు మేకు అవుతుంది. మనం ఊహించినటువంటి ఆలోచన పేక మేడల కుప్పకూలిపోతుంది. అప్పుడు ఎంత వగచిన ప్రయోజనం లేదు ఇదంతా తల్లిదండ్రులు, సమాజము, బుద్ధి జీవులు, ఉపాధ్యాయులు, పాఠశాల ఇంత మందిని దాటుకుంటూ కూడా ఇవ్వాల యువత కనీసమైన పరిజ్ఞానము సంస్కారము సభ్యత లేకుండా తాగుబోతులుగా మారుతున్నారంటే సమాజం చింతించవలసిన, ప్రభుత్వాలు సిగ్గుపడవలసిన అవసరం ఎంతో ఉన్నది .

### యువతను నిర్వీర్యం చేస్తున్న అసాంఘిక కార్యాలు

వావి వరుసలు మాని ఒంటరిగా స్త్రీలు కనపడగానే లైంగిక వేధింపులకు పాల్పడి అవకాశం కలిసి వచ్చింది కదా అని తమ మిత్రులను కూడా పిలిపించి ఉమ్మడిగా అఘాయిత్యానికి అత్యాచారానికి పాల్పడుతున్నటువంటి సమాజం మనది. ఈ దయనీయ పరిస్థితికి ప్రభుత్వాలతో సహా యావత్తు సమాజము సిగ్గుపడాల్సినటువంటి అవసరం ఉంది. ఈ క్రమంలో తాగడం, పొగ పీల్చడం, అశ్లీల దృశ్యాలను సెల్ ఫోన్ లో చూడడం, చిత్రీకరిస్తూ అఘాయిత్యాలకు పాల్పడడం వంటి దుర్మార్గపు సన్నివేశాలను ప్రతిరోజు పత్రికల్లో టీవీలో ప్రసారం చేస్తున్న కూడా పాలకులు పెద్దగా స్పందించిన దాఖలా లేదు. అక్కడక్కడ కొన్నిచోట్ల అఘాయిత్యాలకు పాల్పడి హత్య చేసిన సందర్భంలో తమ కొడుకులను కాల్చి చంపండి అని పోలీసు వాళ్లకు చెప్పిన తల్లిదండ్రులను మనం చూడవచ్చు.కానీ ఇది దానికి పరిష్కారం మార్గంగా కనపడడం లేదు. యాసిడ్ పోసి చంపిన,ఎన్కౌంటర్ చేసిన, బహిరంగంగా ఉరి తీసిన, ప్రజల చేతిలో చావు దెబ్బలు తిని చచ్చిన తెల్లవారే మళ్లీ ఇలాంటి స్త్రీల అఘాయిత్యాలు కొనసాగుతున్నాయి.ప్రతి సన్నివేశానికి కార్యక్రమానికి మూలాలు ఉంటాయి దాని పరిష్కార మార్గాలు కూడా ఉంటాయి అయితే కావలసింది సమాజానికి తల్లిదండ్రులకు ముఖ్యంగా ప్రభుత్వాలకు చిత్తశుద్ధి అవసరం. ఇటీవల అలహాబాద్ హైకోర్టు స్త్రీని గుడ్డలు తాకి శరీరాన్ని టచ్ చేసినంత మాత్రాన నేరం కాదు అని తీర్పు ఇస్తే సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అలహాబాద్ హైకోర్టు పైన మందలించిన విషయాన్ని గమనిస్తే ఈ దేశంలో న్యాయస్థానాలకు కూడా స్త్రీలు అంటే చిన్న చూపు దాడులంటే పెద్ద నేరం కాదని చెప్పడం నిజంగా సిగ్గుచేటు కాదా! మద్యం షాపులను ఎందుకు రోజురోజుకు పెంచుతున్నారు? ఇటీవల మళ్ళీ ధరలను పెంచి ఆదాయ మార్గాల కోసం పాకులాడుతున్నాయి కానీ ప్రభుత్వాలు ప్రజల బాగు కోరడం లేదు. చిన్న వయసులో తాగుబోతులవుతున్నటువంటి యువతను కాపాడుకోవడానికి ఇసుమంతా ప్రయత్నం చేయడం లేదు. శ్రమచేసి విసుగుచేంది బార్లలో కొద్దిగా మద్యం తాగి ప్రయాణిస్తుంటే అడ్డుకొని వేల రూపాయల జరిమానా విధిస్తున్న ప్రభుత్వం లక్షలాది మంది జీవితాలలో చీకటి అలుముకోవడానికి కారణం అవుతున్న సందర్భంలో ఈ ప్రభుత్వాలకు ఏం శిక్ష వేయాలి? ఇలాంటి సన్నివేశాలను భారత సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరిస్తే ప్రజలందరూ సమర్థిస్తారు మద్దతిస్తారు! కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించినట్లుగా మద్యం,మత్తు పానీయాలు, ధూమపానం, క్లబ్బులు పబ్బులు ఈవెంట్లు, ఆశ్లేల సన్నివేశాలు,అంగాంగ ప్రదర్శనలు వంటి కుసంస్కారానికి సంబంధించిన అసాంఘిక కార్యకలాపాలను సర్వోన్నత న్యాయస్థానం ఒక కలం పోటుతో ఆపలేదా? "ప్రభుత్వాలకు కావాల్సింది ప్రజల బాగోగులు కాదు ఆదాయ మార్గాలు. ప్రజలు అనాగరికులు చైతన్య రహితులు నిత్యం మత్తులో కూరుకుపోతే ప్రశ్నించకుండా ఉండే వ్యవస్థ కావాలని కోరుకుంటున్నారు. అందుకే మద్యం ఏరులై పారుతుంటే దాని పర్యవసానంగా వేలాదిమంది హత్యలు ఆత్మహత్యలు అనారోగ్యం బారిన పడుతున్న కూడా కన్న బిడ్డల వలె పాలించవలసిన పాలకులు సవతి తల్లి పిల్లల లాగా " చావనియ్యి, వ్యవస్థ కూలిపోని, యువత నిర్వీర్యం కానీ మాకు సంబంధం లేదు" అనుకుంటున్నా ఈ ధోరణి మారేదెలా? " ధూమపానానికి అలవాటు పడినటువంటి యువత 10,15 ఏళ్ల వయసులోనే తల్లిదండ్రులు సమాజానికి దూరంగా తాగుబోతుల సోపతి చేసి అర్ధరాత్రి వరకు బీర్లు బార్లు ధూమపానం ఇతర అనేక అసాంఘిక చర్యలకు పాల్పడుతూ ఉంటే మందలించలేని తల్లిదండ్రులు, చట్టపరమైన చర్యలు తీసుకోలేని పోలీసులు, సమాజానికి ద్రోహం చేసే తప్పుడు చట్టంతో పాలకులు, నేటి యువతను బుగ్గిపాలు చేస్తే ఆమోదించవలసిందేనా ఏమైనా దీనికి పరిష్కారం లేదా ?

### కుక్క కాటుకు చెప్పు దెబ్బ తప్పనిసరి

నేరం ఎవరు చేసినా శిక్ష పడాల్సిందే. అసాంఘిక కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహించినా ప్రశ్నించవలసిందే . యువత నిర్వీర్యం కావడానికి కారకులవుతున్న తల్లిదండ్రులు ప్రభుత్వము అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ అశ్లీల నృత్యాలు దృశ్యాలు, అంగాంగ ప్రదర్శనలు సీరియళ్లు సెల్ఫోన్ సినిమాల వ్యవస్థను ముందు పూర్తిగా నిషేధించాలి. మద్యపానాన్ని దేశవ్యాప్తంగా నిషేధించాలి మత్తు పానీయాలు పదార్థములు సిగరెట్లు బీడీలు ఇతరత్రా అన్నింటినీ కాల్చివేయాలి. పోషకాహారముతో ఆరోగ్యంగా ఎదిగి ఈ వ్యవస్థకు తోడ్పడవలసినటువంటి యువత ఇలా నిర్వీర్యం అయితే మంచిదేనా?. యువతకు వికాస కార్యకలాపాల పైన, సృజనాత్మకత పైన, ప్రజాస్వామిక విలువలు బాధ్యతలపైన, ప్రభుత్వాలు సెమినార్లు అవగాహన సదస్సులను నిర్వహించడం ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టాలి. క్లబ్బులు పబ్బులు ఈవెంట్లను ప్రభుత్వముతో సహా కోర్టు లు కూడా నిషేధించాలి. ప్రకృతిలో దొరికే పదార్థాలు పండ్లు ఆకూరలు, కూరగాయలు ఇతర సహజ పంటల పైన దృష్టి సారించేలాగా యువతను ప్రోత్సహించాలి. తోటి వ్యక్తిని సాటి వ్యక్తిగా గుర్తించే సంస్కారం స్త్రీల పట్ల చెల్లి తల్లి సోదరి లాంటి భావన కలిగేలా పరివర్తన తీసుకురావాలి. కఠినమైన చట్టాలను కూడా అవసరమైనప్పుడు అమలు చేయడం ద్వారా ఇతర దేశాలలో మాదిరిగా వ్యక్తిలో మానసిక పరివర్తన పరిపక్వతను పెంచాల్సినటువంటి అవసరం ఉంది. ప్రభుత్వాలు కూడా యువజన విధానాన్ని స్పష్టంగా ప్రకటించి ఉపాధి కల్పించడం, ఉద్యోగాల భర్తీ, స్వయం ఉపాధి పథకాలకు లక్షల రూపాయలను కేటాయించి బ్రతుకుతెరువు చూపించడం వంటి మార్గాల ద్వారా కృషి చేయాలి. కానీ చేతిలోని సెల్ ఫోన్, ఇంట్లోనే టీవీ, బయట కనిపించే సినిమాలు పోస్టర్లు, ప్రభుత్వము అనుమతించినటువంటి క్లబ్బులు పబ్బులు ఈవెంట్లు మనుషులను యువతను అటువైపు లాగుతూ ఉంటే యువత ఏ రకంగా సంస్కరించబడుతుందో పాలకులకు తెలియాలి. ఇక ప్రభుత్వాలు గనుక స్పందించకుంటే ఈ విషయంపైన బుద్ధి జీవులు మేధావులు సర్వోన్నత న్యాయస్థానంలో ప్రజాప్రయోజన వ్యాఖ్యాన్ని దాఖలు చేయడం ద్వారా ఈ దేశంలో ఉన్న అసంఖ్యాక యువత నిర్వీర్యం అవుతున్న దీన పరిస్థితిని న్యాయస్థానం దృష్టి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఆ రకంగా నైనా పాలకులను న్యాయవ్యవస్థ ఆదేశించే అవకాశం ఉంటుందా? ఇప్పటికైనా యువత నిర్వీర్యం కావడానికి మొత్తం బాధ్యత ప్రభుత్వ%శ% అంగీక అంగీకరించవలసింది. బీరు షాపులు బార్లు గ్రామాలకు కేటాయించిన బెల్ట్ షాపులు మొత్తం నిషేధించాలి నిల్వ ఉన్నటువంటి సామాగ్రిని మహిళలు యువత వృద్ధులు కుటుంబ సభ్యులు సామాజిక మార్పు కోరే ఉద్యమకారులు ఎక్కడికక్కడ ధ్వంసం చేయడం ద్వారా యువతను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే నిజంగా సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిందే చూద్దాం.! పాలకుల యొక్క నిర్లక్ష్యం పైన నిరంతరం రాద్దాం!.

## ఉద్యమ పార్టీకి ఇరవై ఐదేళ్లు స్వర్ణయుగాన్ని తలపించిన కేసీఆర్ పదేళ్ల పాలనా

### తెలంగాణా ప్రజలకు అండా-గులాబీ జెండా

### సుంకె రవిశంకర్ మాజీ ఎమ్మెల్యే




రామడుగు, జనం రిపోర్టర్:బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఈ నెల 27న వరంగల్‌లోజరుగుతున్న సందర్భంగా జనాన్ని తరలించేందుకు నాయకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని,సభకు ప్రజలు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రామడుగు మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మంగళవారం రామడుగు మండలం కేంద్రంలోని వైశ్యభవన్ లో మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు.మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు.ఈ 16 నెలల కాలంలో రైతులు,కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు ఆనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలను మోసం చేసి బూటకపు మాటలతో అరాచక పాలన చేస్తున్నారని విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని, రాబోయే ఏ ఎన్నికైనా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.రజతోత్సవ సభకు బయలుదేరే ముందు గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలని, అనంతరం ప్రజలతో కలిసి సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని సూచించారు.

## ఘనంగా సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 22 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని బోర్నగూడెం బోరుగుటల్లి గ్రామాల్లో మంగళవారం సిపిఐ ఎంఎల్ నాయకులు వినోద్ మిశ్రా అధ్యక్షతన పార్టీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు తదితరులు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో కామ్రేడ్ చారు మజుందార్. నాయకత్వంలో 22 ఏప్రిల్ 1969 సంవత్సరంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్,లేనినిస్ట్ ఆవిర్భవించిందని తెలిపారు భారతదేశంలో భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం విరోచితమైన పోరాటాలు చేసి,నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు నీడనిచ్చిన విప్లవ పోరాటాల త్యాగాల పురిటి గడ్డ సిపిఐ ఎంఎల్ పార్టీగా నిలిచిందన్నారు ఎందరో కామ్రేడ్స్ పార్టీ కోసం ప్రజల కోసం ప్రాణాలు వదిలి అమరులయ్యారని అమరవీరులందరికి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జోహార్ అర్పిస్తూ,వారి ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బోర్నగూడెం బోరుగుపల్లి గ్రామ లలో జిల్లా గిరిజన సంఘం నాయకుడు సోమల కుశల,పప్పుల కళావతి,గుమ్మల అచ్చుతా,పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు ఎన్నికల ముందు ఇచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీ పథకాలు బూటకంగా మారుతున్నాయని, ప్రజలు ఓటు వేసి నందుకు విద్యుత్ చార్జీలు,గ్యాస్ రేట్లు,పెట్రోల్ రేట్లు విపరీతంగా పెంచుతూ గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తీసుపోకుండా పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు మన్యం ప్రాంతంలో,వేలాది కోట్ల రూపాయల,మైనింగ్,గిరిజన సంపదను దోసుకుపోవడానికి ఆపరేషన్ కగర్ పేరుతో మోడీ ప్రభుత్వం గిరిజనుల గ్రామాలలో నక్సలైట్ల పేరుతో మారణం హోమం చేస్తుందని, ఆదివాసీలు సంపదను ఆదాని అంబానీ,కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి ఆపరేషన్ కగర్ కొనసాగిస్తుందని అన్నారు, మన్యంలో శాంతియుత వాతావరణం కల్పించి గిరిజనులకు ఆత్మ రక్షణ కల్పించాలన్నారు, ఈ కార్యక్రమంలో నాగులపల్లి అర్జునుడు జి అచ్యుతం,టి రెడ్డి రాజా రెడ్డి, వీరలక్ష్మి,రాంబాబు.ఎ రాజమణి తదితరులు పాల్గొన్నారు

## అవని జూనియర్ కాలేజీలో స్టాఫ్ రిక్రూట్మెంట్.




హసన్ పర్తి మండలం జనం రిపోర్టర్:హసన్ పర్తి:స్థానిక భీమారం లోని అవని జూనియర్ కాలేజీలో స్టాఫ్ రిక్రూమెంట్. అనుభవజ్ఞులైన అధ్యాపకులను తీసుకోవలని మేనేజ్మెంట్.విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతోటి విద్యను అందిస్తూ పూర్తి న్యాయం చేయాలనే లక్ష్యం తోటి ముందుకు వచ్చిన మేనేజ్మెంట్. అధునాతనమైన పద్ధతిలో విద్యను అందించడంలో అనుభవజ్ఞులు అయిన అధ్యాపక బృందాన్ని ఏర్పరుచుకోవాలని ఉద్యోగ అవకాశం కాలాన్ని వేయడం జరిగినది.ఈ సదవకాశాన్ని సీనియర్స్, జూనియర్స్, కొత్త క్రియేటివిటీ చేయాలనుకునే నూతనంగా వచ్చేవాళ్ళు, విద్యారంగంలో సేవ చేయాలనుకునే వారు, అందరితోపాటు, మాకు గుర్తింపు కలగాలనుకునేవారు, వారి మంచి ఆలోచనలు, సజెషన్స్ షేర్ చేసుకోవాలనుకునే వారు ఉద్యోగ అవకాశ కాలాన్ని ఉపయోగించుకొవాలి. ఫ్యాకల్టీ తో సమానంగా కలిసి మేనేజ్మెంట్ కూడా పనిచేయాలని సంకల్పంతోటి అందరం సమానమే అంటూ.డబ్బులు ఉంటేనే కాదు కష్టపడితేనే పైకి వస్తాము అనే అందరికీ తెలిసేలాగా కష్టపడదాం విజయాలను సాధిద్దాం.మీరు మాతో. మేము మీతో కలిసి నడుద్దాం.అనే నినాదంతోటి ముందుకు వెళ్దాం.ఇలాంటి భావాలు ఉంటే ఏ సమస్యలైనా సులభంగా దాటేస్తు ముందుకు వెళ్తాము అనే ఉద్దేశంతోటి మేనేజ్మెంట్ అందరికీ చేయూతను ఇవ్వాలనే పట్టుదలతో ఉంటూ సమ భావంతోటి కలిసి పనిచేసి విద్యార్థుల కష్టాలకు సొల్యూషనుగా మారి విద్యార్థులను విజేతలుగా నిలబెడుదాం.



## రోడ్డుకు అడ్డంగా కలప మొద్దులు తొలగించండి..



పొన్నూరు ఏప్రిల్ 22 . జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం ఓవర్ బ్రిడ్జి నేతాజీ నగర్ వైపు కలప ఆడితి యజమానులు పెద్ద పెద్ద మొద్దులను రోడ్డుపై వేసి ప్రజా రవాణాకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. ఈ రహదారి నేతాజీ నగర్ వెళ్లేందుకు ప్రధాన రహదారి కావటంతో ప్రజలు ,వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇష్టానుసారంగా రోడ్లపై కలపబాదులు వేసిన సంబంధిత మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.ఈ ప్రాంతంలో కలప వ్యాపారులు రోడ్లపై మొద్దులు వేసి నెలల తరబడి ఉంచి ప్రజలకు అంతరాయం కలిగిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ సమస్యపై గతంలో సంబంధిత మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై అడ్డంగా ఉన్న మొద్దులను తొలగించి ప్రజా రవాణాకు సహకరించాలని నేతాజీ నగర్ ప్రజలు కోరుతున్నారు

## వీధి కుక్కల దాడిలో విద్యార్థికి గాయాలు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 22 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక కన్నయ్యమ్మ పేట జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న జర్తా సాంబశివరెడ్డి 3వ తరగతిమధ్యాహ్న భోజనం చేసిన అనంతరం ప్లేటు కడుగుతుండగా ఊర కుక్క విద్యార్థి పై దాడి చేసి ఐదుచోట్ల గాయాలు చేసింది తక్షణం పాఠశాల సిబ్బంది విద్యార్థి తల్లిదండ్రులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు బాలుడికి వైద్య చికిత్సలు అందించారు కుక్కల వల్ల ఇబ్బందులకు గురవుతున్న దృశ్యా స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కుక్కల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు

## సేవలో మనసు నిలిపిన రామకోటయ్య గారి దాతృత్వం- వృద్ధురాలికి నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ద్వారా సహాయం



ఏప్రిల్ 22 పొదిలి జనం రిపోర్టర్ అద్దంకికి చెందిన శ్రీ రామకోటయ్య గారు ఎలక్ట్రిషన్ వృత్తిలో నిమగ్నమై ఉన్నా, తన సంపాదనలో సగభాగాన్ని నిరుపేదల కోసం ఖర్చు చేస్తూ ఒక మంచి మానవతా దృష్టిని చాటుతున్నారు. ప్రతి నెలా ఒక అర్హుడికి సరుకులు ఇవ్వాలనే సంకల్పంతో, నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితికి సహాయం చేస్తూ వస్తున్నారు.ఈ నెల ఏప్రిల్ 2025లో కూడా తన దాతృత్వాన్ని కొనసాగిస్తూ, రామకోటయ్య గారు ఇచ్చిన సరుకులను సమితి ఫౌండర్ శ్రీ నరసింహారావు గారి నేతృత్వంలో అర్హులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, కనిగిరి మండలానికి చెందిన కొత్తూరు గ్రామ వృద్ధురాలు శ్రీమతి వెంకటరత్నమ్మ గారికి ఈ సహాయం అందజేయబడింది. ఆమె పెన్షన్ రూపంలో వచ్చే కొద్దిపాటి డబ్బుతోనే మందులు మరియు భోజనాన్ని సమకూర్చుకోవాల్సిన పరిస్థితిలో బాధపడుతున్నారు.సరుకులు అందుకున్న వెంకటరత్నమ్మ గారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, తన గుండె నుండి అభినందనలు తెలిపారు. ఈ మానవతా కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, శ్రీను, బ్రహ్మారెడ్డి, రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి దగ్గర పార్కింగ్ చేసిన పల్సర్ బండి చోరికి గురి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 22 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని వట్టిగెడ్డ గ్రామంలో సోమవారం ఇంటి దగ్గర పార్కింగ్ చేసిన పల్సర్ బైక్ చోరికి గురైందని,చుట్టూ ప్రక్కల వెతికినా దొరకలేదని బైక్ యజమాని మలిరెడ్డి లోవరాజు రాజవొమ్మంగి పోలీసు స్టేషన్లో పిర్యాదు చేశారు బైక్ వివరాలు ఇలా ఉన్నాయి నెంబరు ఎపి 40సిసి 1092, బ్లాక్ అండ్ రెడ్ కలర్ కలిగి ఉంటుందని తెలిపారు

## చింతూరు విఆర్ పురం ముంపుకు గురవుతున్న గ్రామ ప్రజలను ఉద్దేశించి గ్రామ సభలను నిర్వహించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి.



ఎటపాక ఏప్రిల్ 22 జనంరిపోర్టర్ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు పోలవరం ముంపుకు గురి అవుతున్న %ఎ=% పురం మరియు చింతూరు మండలాలో ఉన్న ఆరు గ్రామాల్లో ఈ రోజు అర్ %ఁ% అర్ గ్రామ సభలు నిర్వహించడం జరిగినది. మొదట ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు %ూ+% కోడేరు, అడవి వెంకన్న గూడెం, ప్రతిపాక, గుండు గూడెం, రామవరం, మరియు రామవరం పాడు గ్రామాల్లో గ్రామ సభలకు హాజరు అయి నిర్వాసితుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించడం జరిగినది. జాబితాలో అనర్హుల అయిన వారి నుండి ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు స్వయంగా అభ్యంతరాలు నిర్వాసితులు నుండి స్వీకరించి వీటిని మళ్ళీ రెండవ గ్రామసభ నాటికి అర్హులైన వారిని తుది జాబితాలో పేర్లను చేర్చటం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ ఆరు గ్రామాల్లో మొత్తం 1753 పిడిఎఫ్ లు ఉండగా 1605 మంది అర్హులుగా గుర్తించడం జరిగినది. ఈ ఆరు గ్రామాల వారు వెంటనే తదుపరి డ్రాఫ్ట్ ఆర్ %ఁ%ఆర్ ప్యాకేజీ ప్రతిపాదనల కోసం అన్ని ఫిజికల్ డాక్యుమెంట్స్ వెంటనే సచివాలయంలో సమర్పించాలి అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు చెప్పినారు. ఇప్పటికీ వరకు 24 గ్రామాలకు గ్రామ సభలు నిర్వహించడం జరిగినది మరియు మిగిలిన 8 గ్రామాలకు కూడా వచ్చే వారం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది అని చెప్పినారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, తహసిల్దార్లు, ఎంపీడీవో లు. మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com